ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72124

Regd. No. H/SD-6: ఉదయం •

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

113161

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాబినెట్ 240 సెం. మీ. వరకు	సెం. మీ.	18 4.40
కంట్రాక్టు 250 సెం. మీ.	12 నెలలకు	3.30
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	సెం. మీ.	4.40
క్యాలెండర్, క్యాబినెట్		88.00
కంట్రాక్టు 120 పాజిటివ్స్	12 నెలలు	37.50

(సర్చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంటు మేనేజర్

ఆంధ్రభూమి చందా రేట్లు

	సొంత ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5–40	6–00	6–60
మూడు నెలలకు	16–20	18–00	19–80
అర్ధ సంవత్సరానికి	32–40	36–00	39–60
సంవత్సరానికి	64–80	72–00	79–20

వివరాలకు:– సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి"
36, సరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్–3 (ఆం.ప్ర)

సంపుటి : 14 సంచిక 246 • సికిందరాబాద్ 13—6—1974 గురువారం • 4 పేజీలు : 18 పైసలు

బియ్యం ఎగుమతికి అనుమతి ఇవ్వబోమని ముఖ్యమంత్రి ప్రకటన

నిక్సన్‌కు కైరోలో ఘనస్వాగతం

కైరో, జూన్ 12 (రాయిటర్)

ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్‌తో తన సమావేశం "మానవాళి చరిత్రను తీర్చిదిద్దే ముఖ్యమైనమలుపులలో ఒకటిగా" కానున్న శతాబ్దాలలో తెప్పుతోగలరని అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నేడిక్కడ అభిప్రాయపడ్డారు.

ఈజిప్టు అధ్యక్షుని అధికార భవనం బాల్కనీ నుంచి ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు. వేరాదమంచి ఈజిప్టుకు ఉయద్వానాలతో పతాకాలతో ఆయనకుఘనస్వాగతమిచ్చారు

"అర్థిక పురోగతి చర్మయుక్తమైన న్యాయమైన శాంతి" అనే రెండు లక్ష్యాల కోసం తాను ఇక్కడికి వచ్చానని ఆయన అన్నారు.

శాంతి లేనిదే పురోగతి ఉండదు, పురోగతి లేనిదే శాంతి ఉండదు అని ఆయన అన్నారు.

రెండు మహాజాతుల మధ్య మైత్రిని తన పర్యటన పటిష్టం చేయగలదనిఆయన అన్నారు.

అమెరికా, ఈజిప్టు సంబంధాలను ధృఢమైన, సవ్యమైన ప్రాతిపదికపై పెంపొందించడంలో నిక్సన్ పర్యటన దోహదం చేయగలదని తానువిశ్వసిస్తున్నానని ఈజిప్టు అధ్యక్షుడు సాదత్ అన్నారు.

సర్వ సేవా సంఘ సభలు హాయిదా

నాగపూర్, జూన్ 12 (పి.టి.ఐ)

ఈ నెలలో జరగనుంటిని అఖిలభారత సర్వసేవా సంఘం మహాసభలు హాయిదా పట్టాయి. ఈ సభలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి జరుగుతుంటాయి.

బీహార్‌లో ఉద్యమాన్ని నిర్వహిస్తున్న శ్రీ జయప్రకాశ్ నారాయణ్ రావడానికి వీలుగా సభలను హాయిదా వేసినట్టు సర్వ సేవా సంఘ వర్గాలవారు చెప్పారు.

దక్షిణ రాష్ట్రాలకు ఒకే ఆహార మండలం

ప్రతిపాదనకు ప్రభుత్వం వ్యతిరేకత

తాడెపల్లిగూడెం జూన్ 12 (పి. టి. ఐ)

దక్షిణ రాష్ట్రాలన్నిటికి ఒకే ఆహార మండలాన్ని తిరిగి ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు తమ ప్రభుత్వం అంగీకరించబోదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ ప్రకటించారు.

ఒకే ఆహార మండలం ఏర్పడితే రాష్ట్రంలో బియ్యంధర కిలో నాలుగురూపాయలకు పెరుగుతుందని ఆయన వివరించారు.

ఎట్టి పరిస్థితిలోను రాష్ట్రం నుండి బియ్యం ఎగుమతికి ప్రభుత్వం అనుమతించబోదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పశ్చిమ గోదావరిజిల్లా మిల్లర్ల సంఘ భవనానికి ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ వెంగళరావు, కేరళ, మహారాష్ట్ర రాష్ట్రాలలో బియ్యం కిలో నాలుగు రూపాయలకు విక్రయిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంనుండి బియ్యం ఎగుమతులను అనుమతించినా, లేదా దక్షిణ రాష్ట్రాలన్నిటికి ఒకే ఆహార మండలం ఏర్పాటుచేసినా యీ రాష్ట్రాలు సంతోషిస్తాయని ఆయన అన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా మిల్లరు తమ బియ్యాన్ని రాష్ట్రంలో ఎక్కడ విక్రయించుకో దలచినా ప్రభుత్వం అనుమతిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధర లభించవలసినదేకాని, పేదలకు సరసమైన ధరకు బియ్యం దొరకాలనే విషయాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలని ఆయన అన్నారు.

మిల్లర్ల నుండి ప్రభుత్వం వసూలుచేయవలసిన లెవీ బాకీ రద్దు చేయాలంటే వచ్చే జూలై నెలలోగా మిల్లర్లు యీ బియ్యాన్ని చౌకదుకాణాలద్వారా కిలో రూపాయి 46 పైసలకు విక్రయించాలని ముఖ్యమంత్రి చెప్పారు.

మిల్లర్లు చెల్లించిన సర్చార్జి మొత్తాలను ఒక నెలరోజులలోగా వాపస్ చేస్తున్నట్టు సమీకృత హార్టిధ్యానాలమధ్య ముఖ్యమంత్రి ప్రకటించారు. సంఘం పేర్కొన్న మరికొన్ని ఇతర సమస్యలను కూడా ప్రభుత్వం ఉదారంగా పరిశీలించ గలదని ఆయన చెప్పారు.

జిల్లాలో లక్ష 68 వేల టన్నుల బియ్యం సేకరణకు ప్రభుత్వంతో సహకరించిన మిల్లర్లను ఆయన అభినందించారు. బియ్యం సేకరణలో యీ జిల్లా లక్ష్యాన్ని అధిగమించడమే కాక రాష్ట్రంలోనే అగ్రస్థానం ఆక్రమించిన దన్నారు.

గోదావరి బరాజ్‌కు ఈ సంవత్సరం

(మిగతా 2వ పేజీలో)

ఈయేడు ఉక్కుఉత్పత్తి పెరిగే అవకాశం

మద్రాస్, జూన్ 12 (పి.టి.ఐ.)

ఈ సంవత్సరం ఉక్కు, ఇనుము ఉత్పత్తి 'అత్యంత ఆశాజనకం'గా ఉన్నదని, గత సంవత్సరం కంటే 15 నుండి 18 శాతంవరకు ఎక్కువే ఉత్పత్తి కాగలదని భావిస్తున్నామని భారత్ ఉక్కు ఛైర్మన్ అర్థశుడు శ్రీ ఎం.ఎ. జాదవ్‌ఖాన్ నిన్న ఇక్కడ అన్నారు.

దక్షిణ భారత ఇనుము పరిశ్రమసంఘ సమావేశంలో మాట్లాడుతూ, ఉక్కురవాణా పరిస్థితి మెరుగుపడినదని, ఫ్యాక్టరీలనుండి అధికసంఖ్యలో ఉక్కు బయటికివెళ్లడంతో పరిస్థితి మరింత చక్కబడగలదని ఆయన అన్నారు.

ఉక్కు పంపిణీవిధానంలో ఇప్పుడున్న విధానాన్నే ఇకముందు కూడా అవలంబిస్తాం. నిజమైన వినియోగదారులకు ఉక్కు సరఫరా జరిగేట్లు చూడడానికై వారికోటాను పెంచాలంటే అనర్హత యోగ్యమైన పథకాన్ని రూపొందించవలసి ఉంటుందని శ్రీ జాదవ్ విమర్శించారు.

అనవసర కాలయాపన జరగకుండా చూడడానికై ధరలను పెట్రోలు, పెంకర్ల పద్ధతిలో కొన్ని మార్పులు తెచ్చడానికై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన అన్నారు.

శనివారం రాష్ట్రపతి ఢాకాకు పయనం

న్యూఢిల్లీ, జూన్ 12 (పి.టి.ఐ)

బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు శ్రీ అబూ సయీద్ చౌదరి ఆహ్వానాన్ని పురస్కరించుకొని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి బంగ్లాదేశ్‌లో ఐదురోజుల పర్యటనకై శనివారంనాడు బయలుదేరి వెడుతున్నారు.

బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజీబుర్ రహమాన్ గత నెలలో ఢిల్లీ వచ్చినప్పుడు రాష్ట్రపతిని మళ్లీ ఆహ్వానించారు.

భారత వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ఢాకా వెడుతారు. శ్రీమతి సరస్వతీ గిరి కూడా ఆయన వెంట వెడతారు.

బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డాక్టర్ కమాల్‌హుస్సేన్ శ్రీ గిరిని మొదట కలుసుకుంటారు.

ఆ తరువాత రాష్ట్రపతి బంగ్లాదేశ్ అధ్యక్షులు శ్రీ మహమ్మదుల్లాను కలుసుకుంటారు. శనివారం మధ్యాహ్నం బంగ్లాదేశ్ ప్రధాని షేక్‌ముజీబ్ రాష్ట్రపతిని కలుసుకుంటారు, శనివారం రాత్రి శ్రీ మహమ్మదుల్లా శ్రీ గిరి గౌరవార్థం విందు చేస్తారు.

శ్రీ గిరి కార్యక్రమాలలో ప్రధాన మైనవి:– మంగళవారం సాయంత్రం బంగ్లాదేశ్ పార్లమెంట్‌లో ప్రసంగం.

శనివారం మధ్యాహ్నం షేక్‌ముజీబుర్ రెహమాన్ శ్రీగిరి గౌరవార్థం విందు చేస్తారు.

బంగ్లాదేశ్ కార్మిక నాయకులతో 90 నిముషాలపేపు ఇష్టాగోష్ఠి చర్చలు, తేనీటి విందుకూడా ఏర్పాటు చేసారు.

సోమవారం చిటగాంగ్ సందర్శిస్తారు.

బుధవారం మధ్యాహ్నం ఢిల్లీకి తిరిగి వస్తారు.

అశోక్ మెహతాకు కలకత్తాలో స్వాగతం

కలకత్తా జూన్ 12 (పి.టి.ఐ)

పతిపక్ష కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా తమ పార్టీ అఖిల భారత కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించడానికి నేడిక్కడికి వచ్చారు. పార్టీ నాయకుల కార్యకర్తలు హౌరా స్టేషన్‌వద్ద ఆయనకు స్వాగత మిచ్చారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు డాక్టర్ పి. సి. సుందర్, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ పి. సి. సేన్, పార్టీ కార్యదర్శి శ్రీ అశోక్ కృష్ణ దత్ శ్రీ అశోక్ మెహతాకు స్వాగతం చెప్పిన వారిలో ప్రముఖులు.

శ్రీ మెహతాను నగర వీధుల గుండా మోటారుకార్లు ఊరేగింపుతో తీసికెళ్లారు. కొందరు కార్యకర్తలు కార్లముందర ఉత్సాహంతో "వందేమాతరం" అని నినాదాలు చేస్తూ నడిచారు.

రెండుమూడు రోజుల్లో గోధుమ టోకు, చిల్లర ధరల నిర్ణయం

రాష్ట్రప్రభుత్వాలు ఉత్తర్వులు జారీచేయగలవని కేంద్రమంత్రి ఫక్రుద్దీన్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 12 (పి టి.ఐ)

తరుగు రాష్ట్రాలలోగోధుమ టోకు, చిల్లర ధరలను రెండు మూడు రోజులలో ఆయారాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించగలవని కేంద్రవ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అహమ్మద్ నేడు సాయంత్రంపత్రికా విలేకరుల గోష్ఠితో ప్రకటించారు.

అత్యవసర వస్తువుల చట్టంక్రిందరాష్ట్ర ప్రభుత్వాలు ధరలను నిర్ణయించి ఉత్తర్వులు జారీచేయగలవనీ ఆయన అన్నారు.

గోధుమ తరుగు రాష్ట్రాలు ఆహారశాఖ మంత్రులతో చర్చల అనంతరం ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు.

ఆ విధంగా ధరలు నిర్ణయించడంవాంఛనీయమని "రాష్ట్ర మంత్రులు సూత్రప్రాయంగా అంగీకరించినట్టు ఆయన పేర్కొన్నారు.ఆయా రాష్ట్రాలమంత్రులతో కేంద్రవ్యవసాయశాఖ విపులంగా చర్చలు జరుపుతున్నది. ఏ రాష్ట్రంలో గోధుమ టోకు చిల్లర ధర ఎంత ఉండాలనే విషయం పరిశీలనలో ఉన్నది.

సంస్థా కాంగ్రెస్ నుండి తారకేశ్వరి రాజీనామా

పాట్నా, జూన్ 12 (పి. టి. ఐ.)

సంస్థా కాంగ్రెస్ ప్రముఖులలో ఒకరైన శ్రీమతి తారకేశ్వరీసిన్హా పార్టీసభ్యత్వానికి రాజీనామా చేశారు.

రాజీనామాలేఖను పార్టీ అధ్యక్షుడైన శ్రీ అశోక్ మెహతాకు పోస్టు ద్వారా నేడామె పంపించారు.

భవిష్యత్కార్యక్రమాన్ని గురించి ప్రస్తావించగా దేశంలోని అత్యుదయ కాముక శక్తులను, పదాని ఇందిరాగాంధీని బలపరచదలచుకొన్నట్టు ఆమెవివరించారు,

అబ్దుల్లాతో రాజీ యత్నాల కొనసాగింపు

న్యూఢిల్లీ, జూన్ 12 (పి.టి.ఐ)

కేంద్రానికి షేక్ అబ్దుల్లాకు మధ్యరాజీ పడర్చడానికై శ్రీనగర్‌లో వారంరోజుల క్రితం ప్రారంభించిన యత్నాలు ఇక ముందుకూడా కొనసాగుతాయి.

తిరిగి చర్చలు ఎప్పుడు ప్రారంభించేది తేదీ నిరయించలేదుకాని మరోసారి చర్చలు జరుగుతాయని మాత్రం విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్, షేక్ అబ్దుల్లా ఉభయులూ చెప్పారు.

షేక్ అబ్దుల్లాతో తాను జరిపిన చర్చలను శ్రీ స్వరణ్‌సింగ్ నేడు మంత్రి వర్గ రాజకీయ ఉపసంఘానికి వివరించారు.

శ్రీనగర్‌లో షేక్ అబ్దుల్లాతోరాజీపడదుర్కోవడానికి యత్నాలు కొనసాగించడంలో కాశ్మీర్ ముఖ్యమంత్రి సయ్యద్ మీర్ ఖాసిం కు ఆయన మంత్రివర్గసభ్యులు పార్టీనాయకులు పూర్తి మద్దతు లభించింది.

మంత్రి రామచంద్రారెడ్డికి తిరిగి వైద్యపరీక్ష

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 12

ఆర్థిక మంత్రి శ్రీ మూకల రామచంద్రారెడ్డిని. నేడు ఉదయం రాత్రిలో నొప్పి రావడంవల్ల, ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు

ఇదివరకు కర్నూలులో పర్యటిస్తుండగా ఆయనకు గుండెపోటు వచ్చింది. కర్నూలు ఆస్పత్రిలో ఆయనకు చికిత్స చేశారు. అది వారంనాడు ఆయన నగరానికి తిరిగి వచ్చారు.

వైద్య శాఖడైరెక్టర్ డాక్టర్ ఎన్ ఆర్.మి స్వామి, కార్డియాలజిస్టు డాక్టర్ పి. యస్.రావు ఒక పకటనచేస్తూ స్వల్పంగా అస్వస్థులుగా ఉన్నందువల్ల శ్రీ రామచంద్రారెడ్డిని వైద్య పరీక్ష కోసం ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చినట్లు తెలిపారు.

కొన్నాళ్లపాటు పూర్తి విశ్రాంతి తీసుకోవలసిందిగా డాక్టర్లు ఆయనకు సలహా ఇచ్చారు.

నేడే భారత సహాయ సంస్థ సమావేశం

గత నెలలో జరిగిన అణుశక్తి పరీక్షపై కెనడా పేచీపెట్టే సూచన

పారిస్, జూన్ 12 (పి.టి.ఐ)

భారతదేశానికి ఆర్థిక సహాయంచేసే 12 దేశాల సమాఖ్య సమావేశాలు రేపు ఇక్కడ ప్రారంభం కాబోతున్నవి. గత నెలలో జరిపిన అణుశక్తి పరీక్షవల్ల భారత దేశానికి సహాయం విషయంలో కొన్ని సభ్య దేశాలు సంకోచం చూపవచ్చుననే వదంతులు వినవస్తున్నవి

భారత తర్యనుబాహాటంగా విరసించిన కెనడా, జపాన్ పక్షుత్వాల వైఖరి కొంత అనిశ్చితంగా పరిణమించింది.

అయితే సహాయక సంస్థ దేశాలు పైముఖ్యాన్ని విడనాడి రాజకీయప్రమేయం లేకుండా భారతదేశ సహాయావసరాలను సవ్యంగా అంచనా వేయగలరని పరిశీలకులు భావిస్తున్నారు.

సహాయంగా లభిస్తున్న నిధులను భారత దేశ అణుశక్తి రంగానికి మళ్లిస్తున్నదనే వాదనతో భారతదేశ సహాయావసరాలను తిరిగి అంచనా వేయాలని పారిస్ సమావేశంలో కెనడా వాదించవచ్చు.

ఆర్థిక వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. జి. కౌల్ నాయకత్వాన ఇక్కడికి వచ్చిన భారత ప్రతినిధి వర్గం సహాయక దేశాల ప్రతినిధులతో ఇష్టాగోష్ఠి సంప్రదింపులు జరుపుతున్నది.

గత నెలలో జరిగిన అణుశక్తి సాధనం పరీక్ష కేవలం శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే ఉద్దేశించినదనీ భారత దేశ బిల్లులను పరిశీలిస్తే అర్థిక వ్యవస్థకు హాని కలిగే రీతిలో అణుశక్తి రంగానికి ఖర్చు చేయడంలేదనే విషయం విదితం కాగలదని భారత ప్రతినిధులు సహాయక దేశాలకు నచ్చచెబుతారు.

అణుశక్తి పరీక్ష విషయంలో అనుమానాలను తొలగించడం జరిపిన పిమ్మట భారత సహాయావసరాలపై ప్రపంచబ్యాంకు సమర్పించే నివేదికను సహాయ సంస్థ పరిశీలిస్తుంది

1974–75 సంవత్సరంలో భారత దేశానికి విదేశీ మారకద్రవ్యం లోటు 175 కోట్ల డాలర్ల మేరకు ఉంటుంది. ఇదికాక పాత బాకీల చెల్లింపులో కొంత సర్దుబాటు అవసరమౌతుంది. 180 కోట్ల డాలర్ల మేరకు సహాయం చేయడానికి సహాయక సంస్థ యోచిస్తుందవచ్చునని తెలుస్తున్నది.

కృష్ణాజిల్లా టీచర్ల సానాలకు అభ్యర్థులు

మచిలీపట్నం, జూన్ 12 (పి టి. ఐ.)

కృష్ణాజిల్లా ఉపాధ్యాయుల నియోజక వర్గాలనుండి దిగువ పేర్కొన్న అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలుచేశారు

డాక్టర్ కొల్లూరి కోటేశ్వరరావు (ప్రస్తుత సభ్యుడు) మచిలీపట్నం, పర్వల వెంకయ్య (రిటైర్డు జిల్లా విద్యాశాఖాధికారి) నందిగామ, మర్రివాడ గోపాలకృష్ణమూర్తి విజయవాడ నామినేషన్లు దాఖలు చేయడానికి ఇవాళ ఆఖరుతేది.

ఇదివరకే నామినేషన్లు దాఖలు చేసిన వారు శ్రీయుతులు పి. శ్రీ రామమూర్తి (మాజీ ఎం. ఎల్ సి.) డి. సనక్కుమారశర్మ (మచిలీపట్నం టీచర్ల సంఘ అధ్యక్షుడు), వేమూరి రామకృష్ణయ్య.

రేపు స్క్రూటినీ, 15 ఉపసంహరణలకు ఆఖరు తేది.

కేరళకు త్వరలో సివిల్ సప్లయిస్ సంస్థ

త్రివేంద్రమ్, జూన్ 12 (పి టి. ఐ.)

కేరళలో ఏర్పరచదలుస్తున్న సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ నిబంధనావళిని కేరళ మంత్రివర్గం నేడు ఆమోదించినది.

ఈ కార్పొరేషన్‌కు మూలధనంగా పది లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినది.

మూడుకోట్ల రూపాయల పెట్టుబడితో ఈ కార్పొరేషన్‌నుఏర్పరుస్తారని30పైచిలుకు పైట్లుగా ఈ ధనాన్ని సేకరిస్తారని ముఖ్యమంత్రి అచ్యుతమీనన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ కార్పొరేషన్‌లో సమాన షేర్లను కొంటుంది. ఇది జీవనావసర సరుకులను పెద్ద మొత్తంలో కొని వినియోగదార్లకు సరసమైనధరలలోపంపిణీ చేస్తుంది

రెండేళ్ళలోక్రూడాయిల్ ఉత్పత్తి హెచ్చింపు

జోర్హాట్, జూన్ 12 (పి టి.ఐ)

ఈశాన్య ప్రాంతంలో వేస్తే రెండేళ్ళ కాలంలోను క్రూడాయిల్ ఉత్పత్తి రోజుకు ప్రస్తుతపు 1200 టన్నుల నుండి 3 వేల టన్నులకు పెరుగగలదని రమురు సహజ వాయువుల కమిషన్ చైర్మన్ శ్రీ వి. ప్రసాద్ నేడిక్కడి చెప్పారు.

ఈ ప్రాంతంలో రమురు నిల్వల పరిస్థితివట్ల ఆయన సంతృప్తి ప్రకటించారు.

తెలంగాణాలో పరిశ్రమలు స్థాపించేవారికి ప్రోత్సాహం

అభివృద్ధి కమిటీ చైర్మన్ జగన్నాథరావు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12

తెలంగాణా జిల్లాలలో సమృద్ధిగా ఉన్న ప్రకృతి సంపదను, అంగబలాన్ని వినియోగించుకోవడానికై ఈ జిల్లాలలో పరిశ్రమలు నెలకొల్పదలచిన పారిశ్రామికులకు తెలంగాణా అభివృద్ధి కమిటీ అన్ని విధాలా సహకరించి ప్రోత్సహిస్తుందని కమిటీ అధ్యక్షుడు శ్రీ సి. జగన్నాథరావు కోటరీక్లబ్ సమావేశంలో ప్రకటించారు. ఆదిలాబాద్ జిల్లాలో గల ప్రకృతి సంపదను కార్మిక జనాభాను దీనికి ఉదాహరణగా పేర్కొంటూ విస్తృతంగా పరిశ్రమలు నెలకొల్పితే ఇది మన ప్రాంతపు "మాంచెస్టర్"గా గణతికెక్కే అవకాశం ఉన్నదని అన్నారు.

ఆంధ్ర ప్రాంతంతో పోల్చితే రాజకీయ ఆర్థిక సామాజిక రంగాలతోసహా అన్ని రంగాలలో తెలంగాణా ప్రాంతం వెనుకబడి ఉన్నది కాబట్టి ఈ ప్రాంతం అభివృద్ధికి కృషిచేయవలసిన బాధ్యత రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలవారిపై గలదని శ్రీ జగన్నాథరావు అన్నారు.

వర్తమాన సంవత్సరానికై కేంద్రం ఇచ్చిన 18 కోట్ల అభివృద్ధి నిధి నుండి 9 కోట్ల రూపాయలు తెలంగాణా అభివృద్ధికై వ్యయం చేస్తారనీ, వ్యవసాయం, పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి ఉత్పాదన కార్యక్రమాలకు అధికప్రాధాన్యం ఉంటుందనీ ఆయన చెప్పారు.

తెలంగాణా మిగులు నిధుల విషయం ఆయన ప్రస్తావించి ఈ నిధులు 43 కోట్ల 70 లక్షల రూపాయల మేరకు ఉన్నట్టు నిర్ధారణ జరిగిన తరువాత దీనిలో నుండి 39 కోట్ల 60 లక్షల రూపాయల మొత్తాన్ని తెలంగాణా ప్రాంతీయ సంఘం వ్యయం చేసిందనీ మిగతాసొమ్మును కూడా వ్యయం చేయడం జరుగుతుందనీ శ్రీ జగన్నాథరావు చెప్పారు.

శ్రీ జగన్నాథరావును తొలుత శ్రీ మోహన్ హెమ్మాడి పరిచయం చేసారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఎం. వి. సుబ్బారావు ఆయనకు హామీతో బహుకరించారు శ్రీ రంగాచారి వందన సమర్పణ చేసారు.

మిర్యాలగూడవద్ద లారీ ప్రమాదంలోఇద్దరి మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12

నల్లగొండజిల్లా, మిర్యాలగూడకు మూడు కిలోమీటర్ల దూరాన గత సోమవారంనాడు ఒకలారీ బోల్తా పడగా దానిలోఉన్న తొమ్మిది మంది కూలీలలో ఇద్దరు మరణించారు. మిగిత 7 మంది గాయపడ్డారు.

వేగంగా వెడుతున్న తన లారీని ఎదుటగా వస్తున్న ఎద్దుబండ్లకు తీకొనకుండా నివారించడానికై, లారీ డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయగా లారీ తంగిడుపల్లి రోడ్డు ప్రక్కనగల ఒక గోతిలో పడిపోయినట్టు ఇక్కడి పోలీస్ ప్రధాన కార్యాలయానికి అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది

గాయపడ్డ వారిని మిర్యాలగూడ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చించారు, లారీ డ్రైవర్, క్లీనర్‌కు మాత్రం ఎట్టి గాయాలు తగలలేదు. పోలీసులు డ్రైవర్‌ను అరెస్టుచేసారు

నెలాఖరులోగా భుట్టో బంగ్లాదేశ్ పర్యటన

ఢాకా జూన్ 12 (పి. టి. ఐ)

పాకిస్తాన్ ప్రధాని భుట్టో ఈ నెలాఖరులోగా బంగ్లాదేశ్ సందర్శించే అవకాశం లేక పోలేదని బంగ్లాదేశ్ విదేశ వ్యవహారాల మంత్రి డాక్టర్ కమాల్‌హుస్సేన్ నేడిక్కడ చెప్పారు.

శ్రీ షేక్‌ముజిబుర్‌రహమాన్ ఆహ్వానాన్ని పురస్కరించుకొని శ్రీ భుట్టో బంగ్లాదేశ్ సందర్శించనున్నారనీ, ఒకటి రెండు రోజులలో శ్రీ భుట్టో ఢాకా సందర్శనను గురించి ఢాకా నుండి, ఇస్లామాబాద్ నుండి ఒకేసారి ప్రకటనలు వెలువడగలవనీ ఆయన అన్నారు.

డాక్టర్ కమాల్‌హుస్సేన్ ఇరాన్ ఇత్యాది దేశాలలో 10 రోజులపాటు పర్యటించి వచ్చిన అనంతరం ఢాకావిమానాశ్రయంలో పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ పై విషయం చెప్పారు.

గుడిసెపై చెట్టు కూలి ఆరుగురి మృతి

కిషన్‌గంజ్,(బీహార్) జూన్ 12 (పి టి.ఐ)

ఇక్కడికి సమీపంలోని చోటాహజార్ గ్రామంలో గత వారంలో తుపాను, భారీ వర్షాల ఫలితంగా ఒక పెద్ద చెట్టు వేళ్లతో సహా భూమిపైకివచ్చి ఒక పూరిలి మీద పడగా అందున్నవారిలో ఆదమం ఆరుగురు దానికింద నలిగిపోయి మృతి చెందారని ఇక్కడికి అలస్యంగా అందినవార్తలు తెలియజేశాయి.

పంజాబ్ నుండి తరుగురాష్ట్రాలకు లక్షటన్నుల గోధుమల సరఫరా

మరో లక్ష పదివేల టన్నుల ఎగుమతికి లైసెన్సులిచ్చినట్టు మంత్రి ప్రకటన

చండీగఢ్, జూన్ 12 (పి.టి ఐ)

పంజాబ్ ప్రభుత్వం నిర్వహణలోని పౌర సరఫరాల కార్పొరేషన్, విక్రయ సమాఖ్య సంయుక్తంగా 1 లక్ష టన్నుల గోధుమలను ఈ నెలాఖరులోగా తరుగు రాష్ట్రాలకు సరఫరా చేస్తాయని పంజాబ్ ఆహార పౌరసరఫరాల మంత్రి శ్రీ గురుదర్శన్‌సింగ్ నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రభుత్వాధిపత్యంలోని పై రెండు సంస్థలు యిప్పటికి 85 వేల టన్నుల గోధుమలను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేశాయనీ, మిగతా 65 వేల టన్నులు ఈ నెలాఖరులోగా సరఫరా చేస్తాయని ఆయన చెప్పారు.

ఈ రెండు సంస్థలు ఇంతవరకు ఎంత పరిమాణంలో గోధుమలు సేకరించాయో మాత్రం ఆయన వెల్లడించడానికి నిరాకరించారు. అయితే ఈ రెండు సంస్థలూ కూడా ఒకేనిబంధనలనుపాటిస్తూ ప్రైవేటు సంస్థలమాదిరిగానే కొనుగోలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని ఆయన చెప్పారు.

ఇంతవరకూ పంజాబ్‌నుండి 1 లక్ష 10వేల టన్నుల గోధుమలను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయడానికి 2268 ప్రైవేటు కొత్త సంస్థలకు లైసెన్సులు ఇచ్చామనికూడా ఆయన తెల్పారు.

మిగులు రాష్ట్రాలలో గోధుమ సేకరణ

గోధుమ అధికంగావుండే ఐదు రాష్ట్రాలలోనూ ఈ సంవత్సరం గోధుమసేకరణ లక్ష్యాలేవి ఉన్నాయి. పంజాబ్–6లక్షల28 వేలటన్నులు,హర్యానా1లక్ష41వేలటన్నులు, మధ్యప్రదేశ్—85 వేల టన్నులు; ఉత్తర ప్రదేశ్—61 వేల టన్నులు; రాజస్థాన్—11 వేల టన్నులు. ఇదికాక ఇంతవరకు తరుగురాష్ట్రాలైన గుజరాత్ నుండి 15 వేల టన్నులు, మహారాష్ట్ర నుండి 16 వేల టన్నులు గోధుమలు సేకరించారు.

ఈసంవత్సరం మార్కెట్లకు 19 లక్షల 46 వేల టన్నుల గోధుమలు అమ్మకానికి వచ్చాయనీ, అదికాక 3 లక్షల 60 వేల టన్నుల గోధుమలను టోకు వ్యాపారులు నుండీ, 1 లక్ష 48 వేల టన్నులు ప్రభుత్వ కొనుగోలు సంస్థలద్వారానూ సేకరించినట్లు అధికారవర్గాలవారు తెలియజేశారు.

పాట్నా నుండి ఫెర్నాండెజ్ బహిష్కరణ

పాట్నా, జూన్ 12 (పి.టి.ఐ)

అఖిలభారత సోషలిస్టు పార్టీ లైర్‌మెన్ జార్జ్ ఫెర్నాండెజ్ నేడు ఇక్కడికి రాగానే విమానాశ్రయంలో బహిష్కరణఉత్తర్వును పాట్నా సదర్ సబ్ డివిజనల్ ఆఫీసర్ అందజేశారు.

సోషలిస్టు పార్టీ రాష్ట్ర శాఖ లైర్‌మెన్ రామానంద్ తివారీ ఈ సమాచారాన్ని తెలిపారు ఫెర్నాండెజ్‌కు స్వాగతం చెప్పడానికి తివారీ విమానాశ్రయం వెళ్లారు.

ఫెర్నాండెజ్‌కు ఇచ్చిన బహిష్కరణ ఉత్తర్వు ఈనెల 2వ తేదీ నాటిది. విమానం నుండి దిగగానే ఫెర్నాండెజ్ తుదానిని అందుకోగలరు. ఈ ఉత్తర్వు రెండు నెలల కాలపరిమితి కలది

ఫెర్నాండెజ్‌ను ఎత్తుకొనివెళ్లి తిప్పివెళ్ళే విమానం ఎక్కించాలారని క్షణంకూడా ఉండనివ్వలేదని తివారీ తెలిపారు. ఈ సంఘటన లాంటి అప్రజాస్వామికమైనదని, సోషలిస్టు పార్టీకి [illegible] అని ఆయన అన్నారు.

భాక్రాపద్దవిద్యుదుత్పాదన స్తంభించే ప్రమాదం

చండీగఢ్, జూన్ 12 (పి. టి. ఐ.)

భాక్రా రిజర్వాయర్‌లోకి ప్రవహించే నీరు గత 24గంటలలోనూ విస్తారంగా తగ్గడంవల్ల అక్కడ విద్యుత్ ఉత్పాదన పూర్తిగా స్తంభించే ప్రమాదం ఏర్పడింది

సోమవారంనాడు ఈ రిజర్వాయర్‌లోకి 11,283 క్యూసెక్కులనీరు పవహించింది కాగా నిన్న అది 10,978 క్యూసెక్కులకు తగ్గింది ఈ తగ్గుదల కారణంగా గోవిందసాగర్‌లో నీటిమట్టం 446 మీటరుకు తగ్గింది. 440 మీటర్లకంటే నీటి మట్టం తగ్గితే విద్యుదుత్పాదన అసంభవమవుతుంది.

5 నెలల్లో మశూచివల్

పంచాంగం

గురువారం, జూన్ 13

శ్వస్తిశ్రీ శార్వరి నామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ అష్టమి సాయంత్రం గం. 7–58 నిం॥ వరకు. తదుపరి నవమి. పూర్వాభాద్ర సాయంత్రం గం. 5–16 నిం॥ వరకు, తర్వాత ఉత్తరాభాద్ర వర్జ్యం శాత్రి (తెల్లవారుజామున) గం. 3–27 నిం॥ మొండి గం. 5–09 నిం॥ వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అనుకూలము.

ఉదయము ప్రయాణయుక్తము, ఉద్యోగ ప్రయత్నములకు, గృహ నవీకరణకు మధ్యాహ్నము శుభము కాదు.

మధ్యాహ్న సాయంసమయములు క్రీడా రంగ సంబంధ వివరములకు, బహిరంగ సభలకు శుభము కాదు.

వ్యాపార రంగము:– వెండి బంగారములు, స్టాకులు క్షీణ దశ తగ్గును. నూనెలు, నూనెగింజలు, ప్రత్తి, జనపనార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గురువారం, జూన్ 13

చవకబారు ప్రచారం

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్‌గారు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మీద కారాలూ మిరియాలే కాక కొత్త రకం తుప్పు దారం తత్తులుకూడా నూరుతున్నారు:– బీహార్‌లో జయప్రకాశ్ ప్రారంభించిన ప్రజా ఉద్యమం అధికారపీఠాల క్రింద మంటలు రేపుతున్నది:– అదిభరించలేని గఫూర్ గారు జయప్రకాశ్‌ను ఓడించడానికి రకరకాల ప్రయోగాలు చేస్తున్నారు:– బీహార్ అసెంబ్లీలో మొన్న మాట్లాడుతూ రాష్ట్రంలోని రెండు సంస్థల కాతా పుస్తకాలను తనిఖీ చేయిస్తామన్నారు:– ఒకటి, బీహార్ రిలీఫ్ కమిటి, మరొకటి బీహార్ భూదీబోర్డు:– రెండు సంస్థలతోనూ జయప్రకాశ్‌కు సంబంధం ఉంది:– రెండిటిమీదా అవినీతి అభియోగాలు చాలా వచ్చాయని ముఖ్యమంత్రి అన్నారు:– శాసన సభలో చాలా మంది సభ్యులు రెండు సంస్థలపైనా ఆరోపణలు చేసారు:– ముఖ్యమంత్రి అదే సందర్భంలో మరో అభియోగం చేసారు:– జయప్రకాశ్ పేరు చెప్పి, ఆయన అనుయాయులు ప్రజలనుండి నిర్బంధంగా విరాళాలు వసూలుచేస్తున్నారట:– ఒక్క ఆంధ్రా అనే పట్టణంలోనే లక్ష రూపాయలూ, పాట్నాలో పది లక్షల రూపాయలూ బలవంతంగా వసూలుచేసారట:– ఇన్ని అభాండాలువేసాకగఫూర్ మహాశయుడు జయప్రకాశ్‌కు ఒక సలహా ఇచ్చారు:– ఉద్యమాన్ని మానుకోవలసిందన్నారు ఎంజేతుందీ దానికి ప్రజల మద్దతుగాని, సానుభూతిగాని లేదట:– ప్రజా సహకారంలేని ఉద్యమాన్నిచూసి గఫూర్‌గారు ఎందుకుకంగారు పడుతున్నట్లు? పైగా అంగుష్ఠ మాత్రుడైన గఫూర్ ఆజానుబాహుడైన జయప్రకాశ్ కుంజం తట్టడానికి ప్రయత్నించి ఆయనకు ఒక యోగ్యతాపత్రంకూడా ఇచ్చారు "స్వాతంత్ర్య పోరాటం సమయంలో గణనీయపాత్ర నిర్వహించిన జయప్రకాశ్‌గారి పట్ల వారు అపారమైన గౌరవంఉంది ఐతే, ప్రస్తుతం జయప్రకాశ్ గారు లేనిపోని ఉద్యమాలకు దిగి తన పరువు ప్రతిష్ఠలను పోగొట్టుకొంటున్నారు":– అదీ గఫూర్‌గారి ఉవాచ:– కుశలం:– జయప్రకాశ్‌గారికి పోగొట్టుకోవడానికి పరువు ప్రతిష్ఠలున్నాయి గఫూర్‌కి అవైనాలేవు గదా? అందువల్లనే చాలా క్రింది స్థితికి దిగజారి జయప్రకాశ్ వ్యక్తిగత శీలానికి మచ్చలు పెట్టేస్థితికి వచ్చారు:– బజారు కొట్లాటల భాష వినియోగించే గఫూర్‌గారు ఎంత ప్రయత్నించినా జయప్రకాశ్ శీలానికి మాలిన్యం అంటగట్టలేరు.

అవినీతి పరులతో లేదా అక్రమాలకు పాల్పడిన సంస్థలతో జయప్రకాశ్‌కు సంబంధం ఉందని చెపుతూ అందువల్ల ఆయనకుకూడా అవినీతి పరుడని తేల్చడానికి గఫూర్ ప్రయత్నిస్తున్నారు:– తనలాంటి అమాయకుల్ని జయప్రకాశ్ దుర్బుద్ధితో ఇరకాటంలో పెడుతున్నారు:– జయప్రకాశ్ అనుయాయులు మంచి వాళ్లు కారు:– వాళ్ళు ప్రజల్ని హింసించి విరాళాలు వసూలుచేస్తున్నారు:– అధీధోరణి కామెర్లరోగికి ప్రపంచమంతా పచ్చగాకనపడుతుంది:– ఆయన పేర్కొన్న రెండు సంస్థలు అవినీతి మూర్ఖాలు అవలంబించాయో లేదో ఇంతవరకు నిర్ధారణ కాలేదు:– దర్యాప్తు జరగనే లేదు:– ఒకవేళ ఏదైనా అవినీతి రుజువైనా అంత మాత్రాన జయప్రకాశ్ నీతి విమారుడని ముద్రవేయడం అసందర్భం:– ఇక్కడ గమనించదగిన విశేషం ఏమంటే ఉద్యమానికిముందు జయప్రకాశ్ మీద ఎటువంటి అభాండాలూ రాలేదు:– ఇప్పుడు ఆయన కీలంలో నెరసులు వెతకడానికి పాలకులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు:– దీనినే రంధ్రాన్వేషణ అంటారు:– ఏవో సంస్థలతో జయప్రకాశ్‌కు సంబంధం ఉన్నంతమాత్రాన ఆయనను వాటి కార్యకలాపాలకు జవాబుదారీచేయడం సబబుకాదు:– లోగడ భారత సేవక్ సమాజ్, అవినీతికి పాల్పడినట్టు దాబులాలతోసహా రుజువైంది:– అప్పట్లో దానికి అధిపతి శ్రీ గుల్జారీలాల్ నందాగారు:– ఐనప్పటికీ ఆయన వ్యక్తిగతంగా అవినీతికి పాల్పడినట్టు ఎవరూ అనలేకపోయారు పెద్దవాళ్ళపేరు కొన్ని సంస్థల కమిటీలలో ఉంటాయి:– అంత మాత్రాన ఆ సంస్థల చర్యలన్నిటికి వాళ్లు బాధ్యులుకారు:– ఇలా జయప్రకాశ్‌మీద విలాప నిందలు వేసి ఆయనను లొంగదీయాలని గఫూర్ ప్రయత్నం:– నిర్బంధంగా విరాళాలు వసూలు చేయిస్తున్నట్టు మరో ఆరోపణ:– కొద్ది రోజుల క్రితం భారత కమ్యూనిస్టుపార్టీవారు గఫూర్ ప్రభుత్వాన్ని సమర్థిస్తూ పాట్నాలో పెద్ద ఎత్తున ప్రదర్శన చేసారు:– దానికి ప్రభుత్వ అండదండలలో ఎంత విరాళం వసూలైందో గఫూర్‌గారు చెల్లడి చేస్తే బాగుంటుంది.

గఫూర్‌గారు స్వయం ప్రకాశంలేని చిన్న సైజు సుబేదారు:– ఆయనకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల మద్దతునిస్తూ ఉంటే పెత్తనం చెలాయిస్తున్నారు:– ఒకవంక ఉధృతమవుతున్న ఉద్యమాన్ని చూసి భయం:– మరొకవంక దర్పం:– రెండింటిరాపిడిలోనూ పడి గఫూర్‌గారు జయప్రకాశ్‌ను కించపరచాలని చూస్తున్నారు:– ఆయన సంగతి అటుంచి కేంద్రంకూడా బీహార్ పరిస్థితి చూసి కలవరపడుతున్నది:– జయప్రకాశ్‌ను అణగద్రొక్కడానికి రకరకాల అస్త్రాలు ప్రయోగిస్తున్నది:– బీహార్ కాంగ్రెస్ నాయకులు కాలు కాలిన పిల్లులపలె ఢిల్లీకి, పాట్నాకు మధ్య పరుగులు తీస్తున్నారు:– జయప్రకాశ్‌ను అరెస్టుచేసి పారేస్తే నాయకుడు లేని ఉద్యమం చప్పగా చల్లారుతుందని వాళ్ళలో కొందరు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి విన్నవించుకొన్నారట:– అలనాటి బ్రిటిష్ సామ్రాజ్య వాదులకూ నేటి కాంగ్రెసుపాలకులకూ వ్యత్యాసం అంతగాకనపడదు:– నాయకుల అరెస్టు, ఉద్యమకారులపై కాల్పులు:– శాంతి భద్రతల రక్షణపేరిట దమన చర్యలు:– ప్రజాస్వామ్యానికి ప్రమాదం వస్తున్నదనిఆర్భాటం;– ఎవరి ప్రజాస్వామ్యానికి ప్రమాదం వస్తున్నది? ప్రజల కోసం కృషిచేసే ప్రజాస్వామ్యానికి మాత్రంకాదు:– అవినీతి భూయిష్ఠమైన ప్రభుత్వాన్ని పదవినుండి దించడం ఎలా? అదీ నేటి ప్రజల సమస్య:– బీహార్‌ను పరిపాలించే నైతిక అర్హత గఫూర్ మంత్రివర్గం ఏనాడో కోల్పోయింది:– దానికి అవలేశం ఆత్మగౌరవం ఉంటే ఏనాడో రాజీనామాచేసి ఉండేది కాని అలాంటి ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని దాని అవినీతి చర్యల్ని కేంద్ర ప్రభుత్వం బలపరుస్తున్నది.

సంకల్పించిన లక్ష్యాన్ని జయప్రకాశ్‌గారు సాధిస్తారో లేక విఫలమవుతారో ప్రస్తుతానికి ఎవరూ అంచనా వేయలేరు:– ఐతే, పాలకుల అవినీతిని బట్టబయలుచేయడంలో ఆయన కృతకృత్యులైనారు:– పాలకుల అంతరాత్మను ఆయన మేల్కొలప లేకపోతున్నారు:– లేని అంతరాత్మను మేల్కొలపడం అసంభవం:– అందువల్లనే ఆయననుచూసి వాళ్లకు కోపం వస్తున్నది:– నైతికంగా ఆయన సవాలును ఎదుర్కొనలేక పాలకులు బెదరింపులకూ దుర్భాషలకూ తలపడ్డారు:– ఆయన ఉద్యమంలో రవ్వంత హింస పొడగట్టినా పాలకులు ఆయనను వెంటనే అణచివేసేవారు:– కాని జయప్రకాశ్‌గారు శాంతియుతమైన సత్యాగ్రహాన్ని నడిపిస్తున్నారు:– అందుకే పాలకులకు గొంతుకలో పచ్చి వెలక్కాయపడింది:– ఆయన ఉద్యమం నెగ్గితే దేశంలో నిజమైన ప్రజాస్వామ్యం అంతో ఇంతో నిలదొక్కుకొంటుంది:– ఆయన తన ప్రయత్నంలో విఫలమైతే కాంగ్రెస్ పాలకుల నిరంకుశత్వం మరింత పెచ్చుమీరుతుంది.

'ఎన్నికలఖర్చులెక్కలు పార్టీలే ప్రకటించాలి'

ఎలక్షన్ కమిషన్ సిఫారుసులు

ఆమోదించాలని కుంజ్రూ సూచన

పూనా, జూన్ 12 (పి. టి. ఐ)

ఎన్నికలలో పెట్టే ఖర్చుల లెక్కలు రాజకీయపార్టీలు చాలు చేయాలన్న సూచనతో సహా ఎన్నికల కమిషన్ చేసిన కొన్ని సిఫారుసులన్నిటికీ యథాతథంగా ఆమోదముద్రలు వేస్తే బాగుంటుందని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ బ్రహ్మానందప్రకాశ్ సూచించారు.

ఇక దేశంలోపలకు భారీ మొత్తాల నిధులు గలిగే బాహ్యమార్కెటింగ్‌కి పైబడి ఉండగలదని అభ్యర్థుల సమక్షంలో అధికారంగా గాక సంప్రదింపులకు పేదరికానికి మధ్య పోటీ జరిగినట్టు కాగలదని శ్రీ కుంజ్రూ అన్నారు.

సోషైటి 89వ స్థాపనోత్సవం సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ పార్టీలు నిజంగానే క్లాక్‌మార్కెటింగ్ వ్యాపారాన్ని నిర్మూలించాలని కోరుకుంటే ఈ సిఫారులను వెంటనే ఆమోదించాలని ఆయన అన్నారు.

ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో అతికొద్దిమంది అభ్యర్థులు అవలంబించిన అవినీతి పద్ధతులను గురించి ప్రస్తావిస్తూ అన్నిపార్టీల అధ్యక్షులు రాజకీయ పార్టీలు పరిశీలించేలాగున సిఫారుసులు పార్టీ ప్రమేయం లేకుండా కార్యాచరణ సమితి ఇంకా ఆలోచించి పనిచేయడం విధానకర్తలు మరి అయిన అన్నారు.

పత్రికా స్వాతంత్ర్యానికి స్వరాజ్యసాధన ముఖ్యం

హైదరాబాద్ జిల్లా సభలో గోరాశాస్త్రి వివరణ

హైదరాబాద్, జూన్ 12

సభలలో ఎన్నో రాజీపడగోలే వ్యక్తిగతాలు మినహాయిస్తే ఉద్యమంగా అర్థం చేసుకోవాలని అందుకుగాను శ్రీ గోరాశాస్త్రి అన్నారు.

"పత్రికాస్వాతంత్ర్యం వక్రార్థం" అనే అంశంపై హైదరాబాద్ జిల్లా నిర్వహిస్తున్న తొమ్మిది ఉపన్యాసాల కార్యక్రమానికి శ్రీ గోరాశాస్త్రి ప్రారంభోపన్యాసంచేస్తూ పై విషయం చెప్పారు.

పత్రికా అనేవి చెప్పవలసినవన్నీ ఎవరూ చూడగా, సామ్యంగా, వాస్తవిక దృక్పథంతో శాంతల ముందుంచాలి తన ఆలోచనల్ని క్రమబద్ధంచేసుకొని సృష్టంగా వాటిని వెల్లడించాలి. ఏ తరహా పత్రికా దుర్వినియోగాలకు తావుముందుగానే నిర్ణయించుకోవాలి అన్నారాయన.

పత్రికాస్వాతంత్ర్యంలో అతిముఖ్యాంశం క్రమబద్ధమైన కంఠస్వరం మనదేశంలోనివక్తలు ఈ విషయంనిరంతరం ప్రాముఖ్యత ఇవ్వకుండడం దురదృష్టకరం అన్నారాయన.

ఈ కోర్సు నిర్వహిస్తున్న జేసీలను ఆయన అభినందించారు.

శ్రీ సురేష్‌కుమార్ సభకు స్వాగతం చెప్పగా అసిస్టెంట్ ఇంజనీర్ ఎ. ఎ. సిద్దికి కృతజ్ఞతలు తెలిపారు.

భూజీపేట రైల్వే కాలనీలో సూపర్ బజారు

సికింద్రాబాద్, జూన్ 12

భూజీపేట రైల్వేకాలనీలో నెలసూపర్ బజారును తెరవబోతున్నారు. రీజియన్ ఎస్. ఇ. సాలమన్ ఈ సందర్భంగా పరిశీలిస్తూ రైల్వే సిబ్బంది సూపర్‌బజారువల్ల పూర్తి ప్రయోజనాన్ని పొందాలని సలహా ఇచ్చారు.

రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ ఎస్. రామకృష్ణ సూపర్‌బజారుకు ప్రారంభోత్సవం చేసారు ప్రధానమైన ఇతర రైల్వే కాలనీలలో కూడా ఇట్టి కేంద్రాలను ఏర్పాటుచేయడానికి ప్రయత్నిస్తామని ఈ సూపర్‌బజారును సిబ్బంది ఉపయోగించుకోవాలని కోరారు.

డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ బి. కృష్ణ ఆహ్వానితులకు స్వాగతం చెప్పగా అసిస్టెంట్ ఇంజనీర్ ఎ. ఎ. సిద్దికి కృతజ్ఞతలు తెలిపారు.

కర్తవ్య పాలనకై ఎన్. జి. వోలకు హితవు

హైదరాబాద్, జూన్ 12 (పి.టి.ఐ)

ప్రజలదృష్టిలో ఉద్యోగులు తమ ప్రతిష్ఠను పెంచుకోవడానికి ప్రయత్నించాలని తెలంగాణా ఎన్.జి.వోలసంఘం సూచించినది.

ఉద్యోగులు పనివేళలలో టీ, కాఫీ కోసమని, బాతాఖానీకోసమనితిరుగుతూ ఉంటారనే విపరీతఅభిప్రాయం ప్రజలలో అసంతృప్తి పెరుగుతున్నదనీ ఈ విషయాన్ని గురించి ఆమోదించిన తీర్మానంలో ఎన్.జి.వోల సంఘం పేర్కొన్నది.

పబ్లిక్సెర్వెంట్లు ప్రజల గౌరవ మర్యాదలతన్నుదని, వారు నిర్దిష్ట వేళకు లోపలి తమ అధికారులను కలిసి పూర్తిగనే అలవాటు పెర్చుకోవాలని ఆ తీర్మానం సూచించినది.

ఇటుగంటల తర్వాత, సెలవు రోజులలో ఉద్యోగులతో జరిగిన అత్యవసర పరిస్థితులలోతప్ప పనిచేయించరాదని దూరా ఆ తీర్మానం పేర్కొనబడినది.

ఉద్యోగులకు ప్రత్యేక మంత్రి తమ ప్రసంగంలో తెలిపారు. సిబ్బందులకూ పై సమస్యలు ఇవ్వాలని ఇలా కొని ప్రకుకు ఆర్థిక సహాయాన్ని ఇవ్వాలని ప్రతిపాదనలను అరవై సైనిక్ కమిషన్ సంతరించడం దురదృష్టకరమని ఏర్పాటు పైపరిశ్యాలవల్ల కలిగే నష్టాలకై ఇట్టి సహాయంకూడా స్వల్పంగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

మహాలయకు కేంద్రం పన్నులలో బాటూ 12 కోట్ల 86 లక్షలు లభిస్తాయని బడ్జెట్ ప్రసంగాల కాలంలో కేంద్రం నుండి 74 కోట్ల 67 లక్షల గ్రాంట్లు లభిస్తాయని ఆర్థిక మంత్రి తెలిపారు.

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో మేఘాలయ ఆహార ధాన్యాల సేకరణను ప్రారంభిస్తుంది.

గారోకొండల ప్రాంతంలో రెండు వేల టన్నుల ఓట్స్‌ను ఆహార కార్పొరేషన్ ద్వారా సేకరిస్తారని అవాలనూనెర పెరుగుదలను నిరోధించడానికై ఆవాల సేకరణకు కూడా ప్రభుత్వం సంకల్పించినదని మేఘాలయ ఆర్థిక మంత్రి తెలిపారు.

రానున్న మాసాలలో కేంద్ర ప్రభుత్వం బియ్యం కోటాను పెంచగలదని ఆర్థిక మంత్రి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సారంగాపురం సర్పంచ్ ఎన్నిక

సిర్పూర్, జూన్ 12

ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని సారంగాపురం సర్పంచ్‌గా శ్రీ పోతన్న ఏకగ్రీవంగా ఎన్నికైనారు. పంచాయితీ విస్తరణాధికారి శ్రీ రమణారావు ఈ విషయం ప్రకటించారు.

జంబజ్వేకు భారతదేశం నుంచి ఔషధాలు

న్యూఢిల్లి, జూన్ 12

ఈనెల 8వ తేదీన దారుస్సలామ్‌లోని భారతహైకమిషన్ కార్యాలయంలో జరిగిన ఒక సమావేశంలో భారత దౌత్య ప్రతినిధి శ్రీ టి. పార్థసారథి భారతదేశంలో తయారైన 20 వేల రూపాయలు విలువచేసే ఔషధాలను జంబజ్వే ప్రజానమూనాకు బహూకరించారు.

మేఘాలయ బడ్జెట్‌లో 95 లక్షల లోటు

షిల్లాంగ్, జూన్ 12 (పి.టి.ఐ)

1974–75 మేఘాలయ బడ్జెట్‌లో మూడవ సవరణలోటు 95 లక్షలను పూర్తి జనరల్ కొత్త పన్నులను వేయడం లేక పాత పన్నులను పెంచడం వంటి ప్రతిపాదనలు ఏవీలేవు

ఆర్థిక మంత్రి బి. బి. లింగదోహ్ నేడు విధానసభలో అందించిన బడ్జెట్‌లో అంచనా వేయబడిన అదాయం 78 కోట్ల 12 లక్షలు, ఖర్చు 72 కోట్ల 42 లక్షలు.

వర్తమాన సంవత్సరం ఈ బడ్జెటు ప్రకారం ఒక కోటి 69 లక్షల లోటుతో వారంభ మవుతున్నది.

అందువలన కేంద్ర ఆర్థికసహాయతను రాష్ట్ర ప్రభుత్వం ఎంగి ఉన్నదనీ, కొన్ని మోటారు వాహనాలు అరవై సైనిక్ కమిషన్ పూర్తి చేయబోయినట్టే ఈ లోటు సర్దుకొనదనీ ఆర్థిక మంత్రి తమ ప్రసంగంలో తెలిపారు. సిబ్బందులకూ పెన్షన్ కమిటీ సిఫారసులు అమలు జరిపేందుకు ఇవ్వాలని ఇలా కొని ప్రకుకు ఆర్థిక సహాయాన్ని ఇవ్వాలని ప్రతిపాదనలను అరవై సైనిక్ కమిషన్ సంతరించడం దురదృష్టకరమని ఏర్పాటు పైపరిశ్యాలవల్ల కలిగే నష్టాలకై ఇట్టి సహాయంకూడా స్వల్పంగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

మేఘాలయకు కేంద్రం పన్నులలో బాటూ 12 కోట్ల 86 లక్షలు లభిస్తాయని బడ్జెట్ ప్రసంగాల కాలంలో కేంద్రం నుండి 74 కోట్ల 67 లక్షల గ్రాంట్లు లభిస్తాయని ఆర్థిక మంత్రి తెలిపారు.

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో మేఘాలయ ఆహార ధాన్యాల సేకరణను ప్రారంభిస్తుంది.

న్యూస్‌ప్రింట్ పరిస్థితిపై టోక్యో సమావేశంలో చర్చ

న్యూఢిల్లి, జూన్ 12 (పి.టి.ఐ)

ఆసియాలో దినపత్రికలు, ఇతర పత్రికల అభివృద్ధి వ్యవహారాలలో నిపుణులు టోక్యోలో వారంరోజులపాటు సమావేశమై చర్చించే అంశాలలో న్యూస్‌ప్రింట్ సంక్షోభం ప్రధానమైన అంశంగా ఉంటుంది. ఈ సమావేశాలు నిన్న ప్రారంభమైనాయి.

జపాన్ ప్రభుత్వ సహకారంతో 'యునెస్కో' వారు ఈ సమావేశాలను ఏర్పాటు చేసారు.

భారత రేడియో, సమాచారశాఖమంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నుండి లేఖ అందిన మీదటే న్యూస్‌ప్రింట్ పరిస్థితిపై చర్చ జరుగుతుంది.

ఆసియాలో న్యూస్‌ప్రింటుకు ఏర్పడిన తీవ్రకొరత పరిస్థితిని అధిగమించడానికై అంతర్జాతీయ స్థాయిలో చొరవతీసుకోవాలని కోరుతూ, శ్రీ గుజ్రాల్ గత సంవత్సరం డిసెంబర్ మాసంలో 'యునెస్కో' కు లేఖ రాసారు.

విజ్ఞాన్నీ పంచిపెట్టి, జాతీయాభివృద్ధికి ఉపకరించే సాధనాలుగా పత్రికలను తీర్చిదిద్దడానికి వీలుగా వాటి వ్యాప్తికోసమే ఏ రకమైన చర్యలుగైకొనాలో చర్చించడానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించారు.

ఉపాధికల్పన విభాగం కొత్త డైరెక్టర్

న్యూఢిల్లీ, జూన్ 12

శ్రీ ఈశ్వరచంద్ర భారత ప్రభుత్వ కార్మిక వ్యవహారాలమంత్రిత్వశాఖ లోపల ఉపాధికల్పన, శిక్షణ వ్యవహారాల విభాగం నియంత్రణాధికారిగా పదవీస్వీకారం చేశారు. ఆయన ఇంతకు ముందు కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు.

ఖంగీలు కట్టడంలో మనదేశానికి అవార్డులు

న్యూఢిల్లీ, జూన్ 12

ప్యాకేజింగ్ వ్యవహారాల ఆసియాదేశాల సమాఖ్య ఇటీవలసిడ్నీలో ఖంగీలుకట్టడంలో నిర్వహించిన పోటీలో భారత దేశానికి మూడు 'సియానార్' పతకాలులభించాయి.

సిడ్నీలో జరిగిన ఈ సమాఖ్య సమావేశంలో భారత ప్రతినిధి వరానికి కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ రిజిస్ట్రార్ శ్రీ సి. ఎస్. హుద్వాల్ నాయకత్వం వహించారు.

కంటోన్మెంట్ ప్రాంతంలో షష్ సూత్ర పథకం అమలుకు ముఖ్యమంత్రి హామీ

బోర్డు సమావేశంలో ఉపాధ్యక్షుడు వెంకటస్వామి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, జూన్ 10

కంటోన్మెంటు ప్రాంతంలోకూడా ఆరు సూత్రాల పథకాన్ని అమలు జరపడానికై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జి. నిజలింగప్ప మాట ఇచ్చినట్టు కంటోన్మెంటుబోర్డు ఉపాధ్యక్షుడు శ్రీ బి. ఎస్. వెంకటస్వామి నేడిక్కడ జరిగిన బోర్డుసభలలో సమావేశంలో చెప్పారు. బ్రిగేడియర్ సి. డి. మోహన్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

కంటోన్మెంటు ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన పెద్దవి గ్రామాలు ఉన్నాయని శ్రీ వెంకటస్వామి అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి మెమొరాండమ్ పంపిన సలహాలు స్థానిక సంస్థల ద్వారా వెచ్చించాలని ఆయన కోరారు.

పట్టణ ప్రాంతాలలోని చేప ప్రజానీకం అనుభవిస్తున్న బాధల గురించి శ్రీయుతులు జి. ఎం. అంజయ్య, కాశిరెడ్డి, టి. అవధేశ్ వివరించారు.

జూరలదేశంలో అత్యంత విశాలమైన సైనిక హంతమైన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలోపారనోకర్యాలు సరిగాలేవని అమీరపేట్ వాసులకు వీధుల లోని విద్యుద్దీపాలు శాంతివిహీనంగా ఉంటున్నాయని శ్రీ వెంకటస్వామి అన్నారు.

హరిజనులు, క్రైస్తవులు, లంబాడాలకు విశేషసౌకర్యాలు సమకూర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయని శ్రీయుతులు ఎస్. జగన్నాథం, జె. ఎస్. పీరయ్య, టి. అవధేశంవిమర్శించారు.

కంటోన్మెంటుకుఆత్మనిర్భరఆదాయంవచ్చే వంతున్న హైదరాబాద్ మున్సిపల్‌కార్పొరేషన్‌లో విలీనంచేసారు. దీనివల్ల ఆదాయం తగ్గిపోయి కంటోన్మెంట్ బడ్జెట్‌లో లోటు ఏర్పడగా ఆలోటును భర్తీచేయడానికి నిజాం రాజు 12 లక్షల రూపాయల మేర గ్రాంటు ఇస్తూండేవారు అయితే 1965లో ఈ గ్రాంటును నిలిపివేసారు. ఈ విషయం గురించి కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాన్ని సంప్రదించినప్పుడికి ఇంతవరకుకూడా ఫలితం కన్పించలేదు. ఇక లోటు బడ్జెట్‌వల్ల కంటోన్మెంటు ప్రాంతంలో పెనుపెద్ద పరకాలను అమలు జరపలేక పోతున్నామని బోర్డు ఉపాధ్యక్షుడు అన్నారు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ టి. ఇ. శ్రీనివాసన్ వెంటరాగా బ్రిగేడియర్ మోహన్ కంటోన్మెంటు ప్రాంతమంతా తిరిగి పౌరసదుపాయాల గురించి స్వయంగా తెలుసుకున్నారు.

సానుభూతి సమ్మె గైర్‌హాజర్‌గా పరిగణన

బొంబాయి, జూన్ 12 (పి. టి. ఐ.)

రైల్వే సిబ్బంది సమ్మెపట్ల సంఘీభావ సూచకంగా గత నెల 16వ తేదీన సానుభూతి సమ్మె చేయడాన్ని అనుమతిలేని గైర్‌హాజర్‌గా ప్రభుత్వం పరిగణించి సర్వీస్ విధి నిర్వర్తించకపోవడంపట్ల నిరసనగా సచివాలయం సిబ్బంది సమీపంలోని ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది నేడు ఉదయం కార్యాలయాల నుండి బయటికి వచ్చి ప్రదర్శనలు జరిపారు.

ప్రభుత్వ నిర్ణయంపట్ల నిరసనగా ఈ నెల 21 సాయంకాలం నుండి 48గంటల సేపు ముఖ్యమంత్రి అధికార నివాస గృహంముందు ప్రభుత్వోద్యోగులు ధర్నా జరుపుతారని మహారాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య ప్రకటించింది. జిల్లా, తాలూకా కేంద్రాలలో కూడా ఇలాంటి ధర్నా కార్యక్రమాలే జరుగుతాయని సమాఖ్య ప్రకటించింది.

ఆర్థిక సంబంధంగా తలెత్తిన ఆసంతృప్తిని ఎదుర్కోవడానికి ఆరోగ్య పక్షపాతము, అణచివేత మొదలగు విధానాలు పాటించే పద్ధతులను అవలంబించే ప్రభుత్వ విధానాలపట్ల ప్రభుత్వోద్యోగుల సమాఖ్య నిరసన తెలియజేస్తూ క్రమశిక్షణాయుతమైన సమష్టి కార్యాచరణద్వారా ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి కృతనిశ్చయంలో ఉన్నట్టు ప్రకటించింది.

షెడ్యూల్డు కులాల వారికి చౌకదుకాణాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 12

ఇక మంచి అంబేద్కర్‌గారాలలో చౌకధరల దుకాణాలు షెడ్యూల్డు జాతులు, కులవారికి ఇతర పేద వర్గాలవారికి మాత్రమే స్వయం ఉపాధి కల్పనా పథకం కింద సివిల్ సప్లయిస్ కేటాయించ గలదని ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటనలో వెల్లడి చేసింది.

ఇప్పటికి ఈ వర్గాలవారికి 30 దుకాణాలు కేటాయించినట్టు ప్రకటనలో తెలిపారు.

మహిళా సంక్షేమ సంస్థకు, మాజీ సైనికులకు ఇప్పటికి రెండు దుకాణాలు కేటాయించారు.

హెచ్. ఎ. ఎల్, ఎస్. టి. ఆర్. టి, డి. ఆర్. డి. ఎల్ సిబ్బంది సహకార సంఘాలకు కూడా జీవనావసరవస్తువులసరఫరా బాధ్యతలనప్పగించారు.

జీవనావసరవస్తువులసరఫరాకోసంఉద్యోగుల సహకార సంఘాలకు ప్రాధాన్యమిస్తున్నారు. జనవరి నెలలో వివిధ జిల్లాలలో సూపర్ బజార్ క్రాంచీలను 48 దాకా ఏర్పాటు చేశారు.

అక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి జట్టు 2 వికెట్లకు 101

అక్స్‌ఫర్డ్, జూన్ 12 (రాయిటర్)

ఇక్కడ జరుగుతున్న మూడురోజుల క్రికెట్ ఆటలో మొదటిరోజు ఆటముగిసే సరికి భారతజట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 252 పరుగులు సాధించగా, ఆక్స్‌ఫర్డ్ కేంబ్రిడ్జి సంయుక్తజట్టు రెండు వికెట్లనష్టానికి 110 పరుగులు చేసింది.

యూరప్ జపాన్ దేశాలకు అమెరికాయే రక్ష

చైనానుండి గుణపాఠం నేర్చుకోవాలని యూజీన్ రుస్తోవ్ హెచ్చరిక

పారిస్, జూన్ 12 (రాయిటర్)

రష్యాతో యుద్ధం సంభవించేపక్షంలో సహాయం చేయాలని చైనా అమెరికాను అభ్యర్థించిందనీ, అట్టి పరిస్థితిలో పశ్చిమ యూరపదేశాలు, జపాన్ నేర్చుకోవలసిన గుణపాఠం స్పష్టమైనదేననీ అమెరికా విదేశాంగశాఖ మాజీ ఉపకార్యదర్శి డి. ఆయన ఇక్కడ ఒక సమావేశంలో అన్నారు.

అమెరికా రాజకీయవ్యవహారాలశాఖమాజీ సహాయ మంత్రి యూజీన్ రుస్తోవ్ నిన్న ఇక్కడ అంగ్లో–ఫ్రెంచ్ పత్రికల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ రష్యా పైన్యంలోని 60విభాగాలకుపైగా చైనా సరిహద్దులవద్ద మోహరించి ఉన్నాయనీ, ఇది నమ్మదగినదిగా లేకున్నప్పటికీ నేడిది ప్రపంచంలోని అతిముఖ్యసంఘటనఅని ఆయన అన్నారు.

యూరపులోనూ, మధ్యధరాగాని సొవియట్ రష్యా లేదనీ, రష్యా లేవు ఏమి చేస్తుందో ఎప్పటికీ తెలుసుకోగలుగుతుంది అనీ ఆయన అన్నారు.

రైల్వే సిబ్బందిపై కక్ష సాధింపు న్యాయంకాదు

కేసుల ఉపసంహరణకై ముఖ్యమంత్రికి ఎస్. బి. గిరి విజ్ఞప్తి

నిజామాబాద్ జూన్ 12

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. బి. గిరి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు నేడొక లేఖ పంపుతూ ఇటీవల రాష్ట్రంలో సమ్మెలో పాల్గొన్న రైల్వే ఉద్యోగులపై ఉన్న కేసులను ఉపసంహరించు కోవాలనీ కొందరిపై విధించిన శిక్షలు తగ్గించడం ద్వారా త్వరలో వారు తిరిగి ఉద్యోగాలలో చేరే అవకాశం కల్పించాలని కోరారు.

శ్రీ ఎస్. బి. గిరి తాను ఆస్పత్రిలో చికిత్స పొంది విడుదలకాగనే ముఖ్యమంత్రిని కలుసుకొన దలచానని, అయితే ఆయన ప

వేర్పాటువినా మార్గంలేదని తెలంగాణా ఎన్.జి.వోల సంఘ తీర్మానం

హైదరాబాదు, జూన్ 12 (పి.టి.ఐ)

పట్టుత్రవధకంపన్నిన ఉద్యోగ కూడా తెలంగాణా ప్రాంతంలో నాన్‌గెజిటెడ్ ఉద్యోగాలలో ఆంధ్ర ప్రాంతంవారిని నియమిస్తున్నారనీ, కొందరు జిలా కలెక్టరు ఆంధ్రప్రాంతపు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలనుండి అభ్యర్థుల పేరను తప్పిస్తున్నారనీ తెలంగాణా ఎన్. జి. వోల సంఘం కార్యనిర్వాహక సమితి ఈనెల 9వ తేదీన సమావేశమైనప్పుడు ఒక తీర్మానం ఆమోదించినది.

గెజిటెడ్ హోదాకల ఉద్యోగాలలో సగభాగ, రెండవ ఉద్యోగాలను తెలంగాణా ప్రాంతం వారికి ప్రమోషన్ అవకాశాలు పెరగడానికి వీలుగా ప్రత్యేకించాలన్నది. ప్రభుత్వ విధానమైనప్పటికీ ఆ పదవులలోనికి ఆంధ్రప్రాంతం వారినిఖచ్చితంగా నియమించకూడా ఆ తీర్మానంలో ఆరోపించారు.

ఈ పరిస్థితులలో తెలంగాణా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు వినా మరో మార్గంలేదని యూనియన్ పునరుద్ఘాటిస్తున్నదని తీర్మానం ప్రకటించినది.

ఆ తీర్మానాలను ఈ రోజు జరిగిన పత్రికా విలేకరుల గోష్ఠిలో తెలంగాణా ఎన్. జి. వోల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి విడుదల చేశారు.

సరుకుల సరఫరాకు విజ్ఞప్తి

మరో తీర్మానంద్వారా ఎన్. జి. వోల సంఘం ఉద్యోగులు 1969నాటి ధరలకు అత్యవసర సరుకులను సరఫరా చేయాలని కోరినది. కరువుభత్యం, ఇంటి అద్దె అలవెన్స్, సిటీ అలవెన్స్ హెచ్చింపులు ధరల పెరుగుదలతో సరిపోగడం లేదు గనుక పదే పదే జీతాలు హెచ్చింపులు అవసరం కూడా సిగ్గుపడనన్నదని ఆ తీర్మానం ప్రకటించినది.

హైలా సామర్థ్యాన్ని పెంచడానికి, దేశానికి ఇంకా బాగా సేవ చేయడానికి దోహదపడేందుకు వీలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సమాన వేతనాలు ఇవ్వాలని ఆ తీర్మానం కోరినది.

ఎన్. జి. వో. లకు వృత్తి రక్షణ కల్పించడంకూడా జట్టాన్ని నవరించడంద్వారా మనహక్కులను నిర్వాలని ఆ తీర్మానం ప్రభుత్వాన్ని కోరినది

కాన్సిటెన్షియల్ కోర్టుల పద్ధతికి స్వస్తి చెప్పాలని, పింఛను చెల్లింపు ఉత్తర్వులను ఉద్యోగవిరమణ చేసిన రోజునే జారీచేయాలని లేదా తమిళనాడు మాదిరిగా అరోజున 12 నెలల జీతానికి సరిపడే డెత్ కమ్ ఇన్వాలిడ్ ని, తెలంగాణా జిల్లాలలోను, ఆంధ్రవగరాలలోను ఉన్న అన్ని స్కూళ్ళలో ప్రవేశాలను ఎట్టి మినహాయింపులు లేకుండా తెలంగాణా విద్యార్థులకు మాత్రమే ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కూడా ముందుల బిల్లుల క్రింద చెల్లింపులు కేంద్రోద్యోగులతో సమానంగా ఇవ్వాలనీ, ప్రొవిడెంట్ ఫండ్‌కు ప్రభుత్వం కూడా ఉద్యోగులతో సమానంగా తమ్మకట్టాలని సమితి కోరినది.

ప్రపంచ జనాభా వ్యవహారాల మహాసభ

భారత ప్రతినిధివర్గానికి కరణ్‌సింగ్ నాయకత్వం

న్యూఢిల్లీ, జూన్ 12

రొమేనియా రాజధాని బుఖారెస్టులో ఆగస్టు 19వ తేదీనుంచి ప్రారంభం కానున్న ప్రపంచజనాభా వ్యవహారాలమహాసభకు హాజరు కానున్న భారత ప్రతినిధి వర్గానికి కేంద్ర ఆరోగ్య, కుటుంబనియంత్రణ శాఖమంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ నాయకత్వంవహిస్తారు. పన్నెండురోజుల పాటు జరిగే ఈ సమావేశాలలో ఇటీవల కాలంలో ప్రపంచం మొత్తంమీద జనాభా పెరుగుతున్న ధోరణి, ముమ్ముందు ఏర్పడే పరిస్థితి, జనాభా పెరుగుదలకూ, ఆరోగ్య సామాజికాభివృద్ధి మధ్య ఉండగల సంబంధం, జనాభా పెరుగుదలకూ, కుటుంబ సంక్షేమానికి మధ్యఉండే సంబంధాల గురించికూడా చర్చిస్తారు. ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగిపోకుండా నివారించేందుకు 1974లో అమలు జరిపే కార్యక్రమాలను గురించి కూడా ఈ సమావేశములో చర్చిస్తారు.

యు.పి.లో 88వేల టన్నుల గోధుమల సేకరణ

లక్నో, జూన్ 12 (పి.టి.ఐ)

ఉత్తరప్రదేశ్‌లో వివిధ జిల్లాల నుండి రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 88,221 టన్నుల గోధుమలను కొనుగోలు చేసింది. వీనిలో 76,007 టన్నులు లెవీ విధానం క్రింద కొనగా మిగతా 12,314 టన్నుల గోధుమలను అక్రమ నిల్వదారులనుండి స్వాధీనం చేసుకొని బాధితులకు ధర చెల్లించారు.

చేనేత కనీసవేతనాల సంఘం పర్యటన

హైదరాబాద్, జూన్ 12

తెలంగాణా చేనేత కార్మికుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి రాష్ట్ర చేనేత కనీస వేతనాల కమిటి సభ్యులు శ్రీ కె.వెంకటేశం దిగువ ప్రకటనను చేస్తున్నారు.

రాష్ట్ర చేనేత కనీస వేతనాల కమిటి సభ్యులు ఈనెల 14వ తేదీలలో (ప్రకాశం జిల్లా) ఉదయం 11 గం. లకు సమావేశమవుతారు. ఆనంతరం 15 తేదీ మంగళగిరిలో (గుంటూరు జిల్లా) సమావేశమై ఆర్బుటి కార్మికుల పరిస్థితులను పరిశీలిస్తారు. యీ సందర్భములో చేనేత కార్మిక సంఘాల ప్రతినిధులు, మాస్టర్ వీవర్ల ప్రతినిధులు చేనేత సహకార సంఘాల ప్రతినిధులు సమావేశమై పై కమిటి సభ్యులకు తమ తమ విజ్ఞప్తులను అభిప్రాయాలను తెలుపుకోవచ్చు."

సుబ్బారెడ్డి మృతికి సదాలక్ష్మి సంతాపం

హైదరాబాద్, జూన్ 12

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బి.వి. సుబ్బారెడ్డి మృతికి బాబు జగజీవన్‌రాం భవన్ నిర్మాణసమితి అధ్యక్షురాలు, మాజీమంత్రి శ్రీమతి టి.ఎన్. సదాలక్ష్మి నేడొక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు.

శ్రీ సుబ్బారెడ్డి పై సమితికి పోషకులుగా వ్యవహరించారు.

బీడీఆకుల వ్యాపారం క్రమబద్ధంచేసే బిల్లు

రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 12

1974నాటి ఆంధ్రప్రదేశ్ చిన్నతరహా అటవీ ఉత్పత్తుల సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించింది.

అడవులలో లభించే చిన్నతరహా ఉత్పత్తులు, ముడి సరుకుల కొనుగోలు, రవాణాలకు సంబంధించిన 1971నాటి చట్టంలోని కొన్ని విభాగంద్వారా కొన్ని ఆంక్షలు విధించారు. ఈ చట్టం ప్రస్తుతానికి బీడీ ఆకులకు మాత్రమే వర్తింపచేస్తున్నారు. బీడీ కొనుగోలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికిఉన్న గుత్తాధిపత్యాన్ని ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం గుర్తించింది. పెంపకందారుల నుంచి ఎంతబెట్టిన బీడీఆకులుకొనే సందర్భంలో వాటి ధర నిర్ణయించాలనీ, నమోదుచేసుకొన్న ఉత్పత్తిదారులనుంచి మాత్రమే ఈ బీడీ ఆకుకొనాలనీ, ఈ విషయంలోఉన్న సందిగ్ధత తొలగించాలనీ ఇందుకు అనుగుణంగా పాతచట్టంలోని 7వ విభాగంలో మార్పులు జరగాలనీ ఉన్నత న్యాయస్థానం నిర్దేశించింది. ఈ ప్రయోజనాలు సాధించడానికి ఈ క్రొత్తబిల్లు ఉద్దేశించబడింది.

దొంగనోట్ల తయారీ కేసులో కాకినాడ వాస్తవ్యుల అరెస్టు

బెంగుళూరు, జూన్ 12 (పి. టి. ఐ)

వందరూపాయల దొంగ కరెన్సీ నోట్లు తయారు చేసారన్న ఆరోపణపై ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు చెందిన ఇద్దరు తూర్పూరులతో సహా తొమ్మిదిమందిని అరెస్టు చేసినట్టు పోలీస్ ఇన్స్‌పెక్టర్ జనరల్ శ్రీ సి. వి.ఎన్. రావు నిన్న ఇక్కడ చెప్పారు.

వీరినుండి 150 వందరూపాయల కరెన్సీ దొంగనోట్లను స్వాధీనం చేసుకున్నట్టు ఆయన ఇక్కడ పత్రికల వారితో చెప్పారు

ఈ తొమ్మిది మందిలో ఆరుగురు కాకినాడ వారని మిగతా ముగ్గురు కర్ణాటక రాష్ట్రంలో బళ్ళారికి చెందినవారని ఆయన చెప్పారు.

దొంగ కరెన్సీనోట్లు నాణాల తయారీ విషయంలో గత నాలుగు మాసాల కాలంలో 48 కేసులు రిజిస్టరు చేసినట్టు శ్రీ రావు వివరించారు.

ధరల పెరుగుదలవల్ల ఉత్పన్నమౌతున్న సమస్యలపై కేంద్రం పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 12 (పి.టి.ఐ)

అదుపులేకుండా ద్రవ్యోల్బణం పెరిగిపోవడంవల్ల వేతనాలు, అలవెన్సులు విషయంలో ప్రభుత్వానికి కొత్త విధాన సమస్యలు తలెత్తుతున్నాయి.

మూడవ వేతన సంఘం సిఫారుసులలో కరువుభత్యం నిర్ణయ సూత్రాల ప్రకారం 1978–74 సంవత్సర కాలంలో కేంద్ర ప్రభుత్వోద్యోగులకు అదుపుతప్పి కరువు భత్యం హెచ్చింపుకు దారితీసింది. ధరల సూచీ 248 పాయింట్లకు చేరుకోవడంతో ఆరవసారి అనగా 1974 ఏప్రిల్ 1 నుండి కరువు భత్యం పెంచవలసిన పరిస్థితి ఏర్పడినది. ఈ మేరకు కరువు భత్యం పెంచడానికి ప్రభుత్వం యోచిస్తుండగానే మే నెలలో ధరల సూచీ 256 పాయింట్లు చేరుతున్నది. ఫలితంగా జూన్‌లో మళ్ళీ కరువుభత్యం పెంచవలసిన అవసరం ఏర్పడుతున్నది.

వేతన సంఘం సిఫారుసుల ననుసరించి ధరల సూచీ 272 పాయింట్లు చేరుకొన్నప్పుడు, కరువుభత్యం వసతులన్ని ఇంకా కొనసాగించడమా, లేక వేతనాలస్కేళ్ళపై పునః పరిశీలన చేయడమా అనే అంశాన్ని ప్రభుత్వం నిర్ణయించుకోవలసి వచ్చింది. ధరల సూచీ 272 పాయింట్లకు చేరినప్పుడు వేతనాల స్కేళ్ళనుపునఃపరిశీలించాలని వేతన సంఘం సిఫార్సు చేసినప్పుడు 18 నెలలకాలంలో ధరల సూచీ ఇంతగా పెరుగుతుందని ఊహించలేకపోయినది.

ప్రతిసారి కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కరువుభత్యం పెంచినప్పుడు ప్రభుత్వానికి అదనంగా 52 కోట్లు ఖర్చవుతుంది. ఈ శక్కను 1974 లో నాలుగుసార్లు కరువు భత్యం పెంచడానికి బడ్జెట్‌లో కేటాయించిన 120 కోట్ల రూపాయలు చాలవు. అందువల్ల యీ సమస్య ఇప్పుడు పరిశీలనకు వచ్చినది.

జాతీయ పరికరాల కర్మాగారానికి లాభం

న్యూఢిల్లీ, జూన్ 12

భారత ప్రభుత్వ పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖ అజమాయిషీలో ప్రభుత్వ రంగంలో కలకత్తాలో ఏర్పాటైన జాతీయ పరికరాల(టిటిడి)కంపెనీకి 1973–74 లో 20 లక్షల రూపాయల మేరకు లాభాలు వచ్చాయి. ఉత్పత్తికి సంబంధించిన కొన్ని ఇబ్బందులు ఏర్పడినప్పటికీ బాగుని అధిగమించి ఇంత పెద్ద ఎత్తున లాభాలు ఆర్జించడం ఈ కంపెనీ సాధించిన ఘనవిజయం గా భావించవచ్చు అత్యంత ఆధునికమైన రాయాచిత్ర గ్రహణ సాధనాలు (కెమెరాలు) ఇంకా ఇతర సామగ్రులు తయారు చెయ్యడానికి ఈ కంపెనీ ఉద్దేశిస్తున్నది. ఇటువంటి సాధనాలు దేశంలోనే తయారు చెయ్యడం ఇదే ప్రథమం. వీటిని విరివిగా విదేశాలకు ఎగుమతి చెయ్యడానికి అవకాశం ఉన్నది.

నిస్వార్థ నాయకత్వం పెంపొందాలని ఉద్బోధ

జాన్పుకాడ, జూన్ 12

దేశం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికిగాను నిస్వార్థ నాయకత్వం పెంపొందాలని రవాణా మంత్రి శ్రీ జి. వెంకట్రావు గత శుక్రవారంనాడు ఇక్కడ కమ్యూనిటి హాలులో జరిగిన సభలో ప్రసంగిస్తూ అన్నారు

మంత్రి శ్రీ జి. రాజారామ్ ప్రసంగిస్తూ ప్రజలు స్వయం సహాయాన్నీ సహకారాన్నీ పెంపొందింపు కోవాలన్నారు. పంచాయతి సమితి అధ్యక్షుడు శ్రీ జి. కృష్ణారెడ్డి మంత్రులకు స్వాగతం చెప్పారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎమ్. రామగోపాలరెడ్డి, శాసన సభ్యులు శ్రీ ఎమ్ నారాయణరెడ్డి, శ్రీ రాజారెడ్డి, మరికొందరు స్థానిక ప్రముఖులు కూడా ఈ సభకు హాజరైనారు.

400 కిలోవాట్లు ట్రాన్స్‌ఫార్మర్లతయారీ

న్యూఢిల్లీ, జూన్ 12

భారత ప్రభుత్వ భారీ పరిశ్రమల మంత్రిత్వశాఖ అజమాయిషీ కింద ప్రభుత్వ రంగంలో ఏర్పాటైన భారత్ భారీ విద్యుత్పరికరాల తయారీ సంస్థ 400 కె. వి. ట్రాన్స్‌ఫార్మర్లు తయారు చెయ్యడానికి పూనుకొన్నది. విద్యుచ్ఛక్తి పెద్ద పరిమాణంలో ఒకచోట నుంచి మరో చోటుకు చేరవెయ్యడానికి ఈ సాధనాలు ఉపయోగపడుతాయి. దేశంలో విద్యుదుత్పాదన విస్తృతంగా పెంపొందించవలసిన అవసరం ఉన్నది. ఇందుకు యంత్రసాధనాలు కావాలి. భారత్ భారీ విద్యుత్పరికరాల కర్మాగారంలో ఇంత పెద్ద ఆధునికమైన విద్యుత్పరికం తయారు చెయ్యడం ఇదే ప్రథమం.

నీలకంఠ శిఖరం ఆరోహణ

న్యూఢిల్లీ, జూన్ 12

హిమాలయ పర్వత శ్రేణిలోని 21,640 అడుగులఎత్తు నీలకంఠశిఖరాన్ని భారత, టిబెట్ సరిహద్దు పోలీసు దళానికి చెందిన పర్వతారోహకుల బృందం అధిరోహించిందని ఈ దళం ప్రధానకార్యస్థలం నుంచి ఆలస్యంగా అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది. ఈ బృందం ఒకేరోజున నీలకంఠ్ శివలింగ్ పర్వతశిఖరాలు అధిరోహించడం చాలా అపూర్వమైన విశేషం. ఈ పర్వతారోహకుల బృందానికి శ్రీ ఎన్ పి పుమోపీ నాయకత్వంవహించారు. అయిదు గురు సభ్యులతో కూడిన ఈ బృందం గత వారంలో ఈ ఘనవిజయం సాధించింది.

3 రోజులు గొప్ప వేలం అమ్మకం

1974 జూన్ 16, 17, 18 తేదీలు ఆది, సోమ, మంగళవారాలలో మదీనా బిల్డింగ్ లోపలగల మదీనా ఆక్షన్ హాలులో హైదరాబాదు పుర ప్రముఖులనుండి సేకరించిన రమ్యన్ బాస్కెట్లు, బాల్ బ్రాకెట్లు, డాండిలియర్స్, కట్ గ్లాస్, మారబుల్, పింగాణి మరియు కంచు ప్రతిమలు, పాతపాత్ర సామానులు, కళ్ళుల వగైరాలు, ఇంకా పెద్దమొత్తాలలో గృహోపకరణ వస్తువులవంటి అపురూపమైన వస్తువులు వేలం వేయబడును.

మహమ్మద్ మహబూబ్

కీ. శే. హాజీ మహమ్మద్‌దాంద్ కుమారుడు

గవర్నమెంట్ అండ్ పబ్లికల్ సోల్ సైడ్

ఆక్షనీర్స్, ఫోన్: 42977

(Khan & Sons)

SRINIVASA SEEDS

నమ్మకమయిన కల్తీలేని విత్తనములకు

శ్రీనివాస సీడ్‌గ్రోయర్స్ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్

16–7–743 ఉస్మాన్‌పురా, హైదరాబాదు వారికి వ్రాయండి

మాది అధిక దిగుబడి విత్తనములు పండించే సంస్థ

మా వద్ద పొందగల విత్తనములు

వరి—జయ; తెల్లహంస; అర్.పి. 4—14; రత్న; మసూరి; హెచ్.ఆర్-35

సజ్జ—హెచ్—బి—8

ఆముదము—157—బి

అభివృద్ధి పరచిన కాయగూరల విత్తనాలు

వంగ—పూసా క్రాంతి; పూసాపర్పుల్‌లాంగ్

బెండ—పూసా సావని

టొమాటో—పూసా ఎర్లీడ్వార్ఫ్

గోరుచిక్కుడు—పూసా నౌబహార్

మీ విత్తనముల సమస్యలను మేము పరిష్కరించగలము

R:3429.

ఆంధ్రప్రదేశ్ డైరీడెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్

(రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

డిప్యూటీ డైరెక్టరు కార్యాలయము

ఇంటెన్సివ్ కేటిల్ డెవలప్‌మెంట్ బ్లాక్

ఇంటి నెం. 11–5–44

రెడ్‌హిల్స్, హైదరాబాదు-500004

టెండరు ప్రకటన

(1) దిగువ తెల్పిన పశుగ్రాస విత్తనాల్ని సరఫరా చేయుటకు సీలు వేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

(ఎ) లూసెర్న్ (సాంవత్సరిక)	కిలోలు	3000 కి.గ్రా
(బి) పెర్నియల్ లూసెర్న్ టి9 (సిర్సా 9)	"	2000 కి.గ్రా
(సి) బెర్‌సీమ్ డిప్లాయిడ్	"	200 కి.గ్రా
(డి) బెర్‌సీమ్ (టెట్రాప్లాయిడ్)	"	200 కి.గ్రా
(ఇ) కౌపియా (ఇసి 4216)	"	2500 కి.గ్రా
(ఎఫ్) టిల్స్ (కెంట్)	"	2000 కి.గ్రా
(జి) మాక్‌చరి (సిర్సారకం)	"	2400 కి.గ్రా
(హెచ్) ఎం. పి. చరి	"	4500 కి.గ్రా

(2) టెండరు డాక్యుమెంట్లు, షరతులు మరియు నిబంధనలను దిగువ సంతకం చేసినవారి కార్యాలయము నుండి రు. 5–15/–లు చెల్లించిగాని లేదా రు. 5–15/–లను మనియారరు ద్వారా పంపిగాని పొంద వచ్చును.

(3) సీలు వేయబడిన టెండర్లు అందు తేది 2–7–1974 మధ్యాహ్నం 3–00 గంటలలోగా అందజేయాలి.

డిప్యూటి డైరెక్టర్

ఇంటెన్సివ్ కేటిల్ డెవలప్‌మెంట్ బ్లాక్

హైదరాబాదు

ఈ దివ్యమైనది మీదే

WILSON Coronet

అదునాతనమైన

ప్రత్యేకతలన్నింటికీ జతగూడే అత్యద్భుతమైన రంగులలో రాజసమైన రీతిలో దివ్యముగా వ్రాసేవి. మానసోల్లాసాన్ని కలిగించే మనోహరమైనది విల్సన్ కారొనెట్ పెన్.

సోల్ డిస్ట్రిబ్యూటర్స్: కిరణ్ అండ్ కంపెనీ,

73-75 హామెడన్ స్ట్రీట్. (ఎస్టేట్) బొంబాయి-400002

పో. బో. 324432.

బాలక్రిష్ణా పెన్ ప్రవేట్, లిమిటెడ్.

మహర్‌దాస్ రోడ్, అంధేరి, బొంబాయి-400069,

పో. బో. : 574321 (5 లైన్స్). Telex: 011-4141 SANGHVI

THE MOST DEPENDABLE NAME IN WRITING

అమ్మకము

ఆదికర్నర్‌లోపల మురళీధర్‌బాగ్ దగ్గరలో రామకృష్ణా థియేటరు ఎదుట వున్నట్టి నీలంకి మెడికల్‌హాల్ (ప్రస్తుతంవ్యాపారం నడుస్తున్నది) మంచి లాభకరంగా నిలేదా అమ్మబడుతుంగాని రెండు మిలీలుగా అమ్మబడును. ఆదివారం తెరచి వుంటబడును.

(Khan & Sons)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్ఫేర్

నిత్యజీవితమున్న మానసిక వికాసము

కుంటుపడి బాలల పునరావాస కేంద్రం

మానసిక వికాసము చెందని 5 నుండి 18 సంవత్సరముల వయోపరిమితి గల బాలబాలికలు ఈ కేంద్రము యొక్క సౌకర్యములను ఉపయోగించు కోవచ్చును. తదితర జిల్లాలలో నివసించువారిని మాత్రమే చేర్చుకొనబడును. క్లినికల్ సైకాలజిస్టు "కళ గృహం" రాజభవన్ రోడ్. సోమాజిగూడ, హైదరాబాద్ 500004 జూన్ 1974 నాటికి ఆరంభంలోగా తరఖాస్తు చేయబడును.

(సం.) డాక్టర్ పి. తిరుమలరావు

అసిస్టంట్ డైరక్టర్ & కార్యదర్శి.

NSF

ది నిజామ్ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

(పశు పోషకముల శాఖ)

నిజామ్ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ పశుపోషకాలశాఖవారు తమ ఉత్పత్తులను కూడా ప్రోత్సాహాన్నందించిన తమ అభిమానులందరికీ, రైతులకు తెల్పుకొంటున్నారు. తమ పోషకాలు గిరాకీ ఎక్కువగవున్నదృష్ట్యా ఈ డివిజన్‌వారు తమ కార్యకలాపాల్ని మరింత పెంపొందింపవలసినదని తీర్చారు. ఈ సందర్భంలో అవసరంగా డిస్ట్రిబ్యూటర్లను నియమించుటకు అభిలాషగల పార్టీలనుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. వరతులు మరియు నిబంధనలు, ఇతర వివరాలను దిగువ చిరునామా నుండి పొందవచ్చు.

ది మార్కెటింగ్ ఆఫీసర్ (ఎ.ఎస్)

ది నిజామ్ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

వత్కల్‌నగర్-503180

నిజామాబాదు జిల్లా, ఆంధ్ర

AA/ NSF/56.

గోవాలో బిషప్‌లనియామకంపై పోప్‌వైఖరిమార్చించేయత్నం

న్యూఢిల్లీ, జూన్ 12 (పి.టి.ఐ.)

పోర్చుగల్‌లో ఇప్పుడు రాజకీయ పరిస్థితులు మారినాయి గనుక గోవాలో భారతీయులను బిషప్‌లుగా నియమించడానికి వాటికన్ అంగీకరించవచ్చునని విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ శ్రీ శశిభూషణ్ మరి 13 మంది పార్లమెంటుసభ్యులకు వ్రాసిన సమాధానంలో తెలియపరచారు.

పోర్చుగల్‌తో ఒప్పందాలు ఉండటం మూలాన ఇదివరలో వాటికన్ ఈ విషయాన్ని పరిష్కరించడానికి ఒప్పుకోలేదు. మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 28 ఏళ్ళు గడిచినా, గోవా విమోచనమైంది 12 సంవత్సరాలు గడిచినాకూడా గోవాలో బిషప్‌ల నియామకం విషయం పోప్ పోర్చుగల్ ఆమోదాన్ని తీసుకునే వ్యవహరిస్తున్నారు.

ఈ విషయాన్నిగురించి శ్రీ శశిభూషణ్ మరి 13 మంది పార్లమెంటుసభ్యులు ప్రభుత్వానికి ఒకలేఖ వ్రాశారు. దానికి సమాధానమిస్తూ స్వరణ్‌సింగ్ ప్రభుత్వం ఈ విషయాన్ని గురించి దౌత్య ప్రతినిధిద్వారా పోప్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నదని తెలిపారు.

"మీరు భావ్యమనుకుంటే కేథలిక్ మతస్థుల నాయకులను తమ తరపున కూడా ప్రయత్నం చేయమని సంప్రదించండి" అని స్వరణ్‌సింగ్ వ్రాశారు.

పోప్ శాసనాల ప్రకారం గోవాడామన్, దియ్ బొంబాయినగరంలో కొన్ని భాగాలలో 16వ శతాబ్దంనుండి స్థిరపడి ఉన్నాయి వాటిని వాటికన్ పోర్చుగల్ రాజుకు లోగడ పోప్‌నికోలాస్ ఇచ్చిన ఒక శ్రమశాస్త్రమునుసరించి ఆ యన కొత్తప్రాంతాలపై దండయాత్ర జరిపి, గెలిచి, అక్కడి ప్రజలను శాశ్వతంగా బానిసలుగా మార్చడానికి వారి భూములు తమ స్వాధీనం చేసుకోడానికి అధికారం లభించినట.

పార్లమెంటు సభ్యులు ప్రధాని ఇందిరా గాంధీకి వ్రాసిన ఆ లేఖలో రోమన్ కేథలిక్ మతస్థులపైన వివక్షయేమి "పెత్తనం చెలాయించడం గురించి పేర్కొన్నారు. గోవాలో "సొసైటీ అఫ్ జీసస్" సాగిస్తున్న కార్యకలాపాలనుకూడా వారు ప్రధాని దృష్టికితెచ్చి, దానిపై చర్యపై అరిపించాలని కోరారు.

వై. మల్లారెడ్డి మృతికి సంతాపం

సంగారెడ్డి, జూన్ 12

సైనిక ప్రముఖులు శ్రీ వై. మల్లారెడ్డి మరణం పట్ల ఇక్కడ జరిగిన ఒక సమావేశం సంతాపం ప్రకటించింది. శ్రీ మల్లారెడ్డి ఒక స్థానిక సినిమాహాలు భాగస్వామి.

వివిధ పరిశ్రమల విస్తరణావకాశాలు

న్యూఢిల్లీ, జూన్ 12 (పి.టి.ఐ)

ఐదవ పంచవర్షప్రణాళిక మొదటి దాలో ఆశించిన లక్ష్యాలకు అనుగుణంగా వివిధ పారిశ్రామిక రంగాలలో అదనపు ఉత్పాదనశక్తిని కల్పించే అవకాశాలను గురించి, పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖ 1973–74 సంవత్సరానికి సంబంధించిన పరిశ్రమల మార్గదర్శక సూత్రాలలో పేర్కొన్నారు.

పరిశ్రమలకు సంబంధించి, ఈవిధంగా మార్గదర్శక సూత్రాలను ప్రకటించడం వరుసగా ఇది రెండవ సంవత్సరం. లైసెన్సుల మంజూరు విధానంలో మార్పులను పద్ధతులనూ, ఐదవప్రణాళికలోపేర్కొన్న లక్ష్యాలనూ ఇందులో వివరించారు.

కొత్తగా లఘు పరిశ్రమల్ని, మధ్యతరహా పరిశ్రమల్ని ఏర్పాటు చేసుకొనే వారికి ఇందులోని సమాచారం చాలా ఉపయోగపడుతుందని పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తమ పరిచయ వాక్యాలలో పేర్కొన్నారు.

శాఖా సమాచారాన్ని కూడా కలిపి ఈ మార్గదర్శక సూత్రాలను ప్రతి సంవత్సరం పుస్తకరూపంలో ప్రచురిస్తారు.

లఘుపరిశ్రమల రంగంలో మాత్రమే ఉత్పత్తిచేయడానికి రిజర్వుచేసిన వస్తువుల సంఖ్యను 177కు ఇప్పుడు పెంచారు.

ఎరువులు, ఉపకరణాలు, బ్యాంకింగ్‌కి పనికివచ్చే శకటాలు, సిమెంటు, కాగితం, అట్టలు, న్యూస్‌ప్రింటు, రేయాన్ తయారీలో ఉపయోగపడే పదార్థం, పాలపొడి, పిల్లలఆహారం, ప్రత్తిగింజలతూనె, వివిధ రకాల యంత్రాల రంగాలలో విస్తరణావకాశాలు ఉన్నట్టు ఈ గ్రంథంలో పేర్కొన్నారు.

ఢిల్లీలో క్వాటార్ రాయబారి

న్యూఢిల్లీ, జూన్ 12

శ్రీ వరీదాహ్‌సాదే జ్ఞానఅలీ కాబి మనదేశంలో క్వాటార్ రాయబారిగా నియమితులు అయ్యారు.

ఆయన 1941లో జన్మించారు. సెకండరీ పాఠశాలలో విద్యాధ్యయనం పూర్తి చేసిన అనంతరం ఆయన మూడు సంవత్సరాలపాటు లండన్‌లో చదువుకొన్నారు. 1957 నుంచి ఆయన క్వాటారీ పెట్రోలియమ్ లిమిటెడ్ కంపెనీలో వివిధ హోదాలలో పనిచేశారు. అటుతర్వాత క్వాటార్ ప్రభుత్వ విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖలో చేరారు. ఆ శాఖలో ఆయన ఆర్థిక, నిర్వహణ వ్యవహారాలకు సంబంధించిన బాధ్యతలు నిర్వహించారు.

ఒరిస్సా ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సు 58

భువనేశ్వర్, జూన్ 12 (పి.టి.ఐ)

ఒరిస్సా ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సును 55 సంవత్సరాల నుండి 58 సంవత్సరాలకు పెంచుతున్నట్టు ఆర్థిక మంత్రి శ్రీ వినాయక్ ఆచార్యా నిన్న విధాన సభలో ప్రకటించారు. ఈ నిర్ణయం నేటి నుండే అమలులోకి వచ్చినది.

ఆకాశవాణి

శుక్రవారం 14-6-1974

హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ॥ 6–00 వందేమాతరం 6–04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6–10 భక్తిరంజని 6–40 నూ క్రమముక్తావళి 6–45 పొలం పనులు 6–55 వాద్యగోష్ఠి 7–15 గాంధీ మార్గము 7–25 చిత్రసీమ 7–40 పాంతియ వార్తలు 7–45 సంగీత సుధ 8–30 వి. శ్యామలాబాలసుబ్రహ్మణ్యంవీణ 9–00 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 12–05 సంగీత సుధ 12–20 హిందీ పాఠం 12–40 కార్మికుల కార్యక్రమము 1–10 వి. శ్యామలా బాలసుబ్రహ్మణ్యంవీణ 1–25 పాడి-పంట 1–30 తదుణీమంతరి శ్రీల కార్యక్రమము 1–59 వాతావరణ సూచన, 2–10 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సాయం॥ 5–30 కర్ణాటక సంగీతం 5–45 ఉర్దూకార్యక్రమం 6.10 పాశ్చాత్యసంగీతం 6–40 శైతన్యవంతి 7–02 కార్యక్రమావళి 7–05 లలిత సంగీతం 7–20 కల్పవల్లి 8.02 కార్యక్రమావళి 8–05 తుంటి కార్యక్రమము 8–25 సుగం సంగీత 9–00 బిత్ భూపాల్ కజా నిశాల్ 9–50 నైరంగ్ (ఉర్దూలో కార్యక్రమం) 10–30 ప్రసార సమాప్తి.

"విద్యార్థి శక్తి" గురించి గోష్ఠి

హైదరాబాద్, జూన్ 12

రేపటి నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంగా ఈనెల 14వ తేదీనాడు నారాయణగూడా వై.ఎం.సి.ఎ. లో సాయంకాలం 6 గంటలకు "విద్యార్థిశక్తి" అనే అంశంపై గోష్ఠి జరుగుతుంది. హైదరాబాద్ ఫ్రెండ్ రస్సెల్ సొసైటీవారు ఈ గోష్ఠిని ఏర్పాటు చేస్తున్నారు.

మెకో-ట్రానిక్స్

ప్రైవేట్ లిమిటెడ్

5–9–242, ఆబిడ్‌రోడ్, హైదరాబాదు వారు

ఫ్యాన్లులకు

NOVA

ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా నియమింపబడినారు.

ఎస్ అండ్ పి ఇంజనీరింగ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, కలకత్తా

వారి తయారు చేయబడి

సన్ అండ్ పండిట్ ప్రైవేట్ లిమిటెడ్, కలకత్తా

వారిచే మార్కెట్ చేయబడినవి

ప్రముఖ కార్మిక సైకత్రోసహా నాణ్యమైన వినియోగమును మరియు పారిశ్రామిక ఉత్పత్తులను లైట్ ఇంజనీరింగ్

వచ్చే ఐదేళ్లలో 75 శాతం గ్రామాలకు విద్యుచ్ఛక్తి

యూ. కె. జూన్ 12

ఐదు వసంతాల పరిశోధన కాలంలో భారతదేశంలోని 76 శాతం గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం లభిస్తుందని రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ జి. రాజారాం రాష్ట్ర విద్యుత్ సమితి సమావేశంలో పేర్కొన్నారు.

అతిథి ఉపన్యాసాలలో పాల్గొన్నవారు ఎన్నికలకు ముందు పేదలకు పంచడం పూర్వపు పథకమని, ఈ పథకం అధికార వ్యవస్థాయాయత్తమైతే కూడా ప్రయోజనం కలుగుతుందని ఆయన అన్నారు.

పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ టి. రాజాగౌడ్ మంత్రికి స్వాగతం చెప్పారు.

కార్యక్రమం లేపరేటు ఎస్సీయస్టీకి ఎట్టి పథకాలు చేపట్టకుండ్లి నిర్మించాలని శ్రీ రాజాగౌడ్ సూచించారు.

కరువు ప్రాంతాలలో నగరం ఒకటి పరిగిన పనులను పూర్తి చేయించాలని సమితి ఉపాధ్యక్షుడు శ్రీ రామచంద్రారెడ్డి కోరారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె.ఆర్. రాజారెడ్డి మాట్లాడుతూ పేదలన్న పథకాలు, సులభంగా మానర్ ఇరిగేషన్ పనులను త్వరగా పూర్తి చేయించవలసిన ప్రభుత్వం స్పందిస్తున్నారు.

వనస్పతి ధరపై మంత్రివర్గ పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 12 (పి.టి.ఐ)

వనస్పతి ధరను హెచ్చించాలనే అభ్యర్థనపై కేంద్ర మంత్రివర్గం పరిశీలన జరిపింది. కాని నిర్ణయం తీసుకోలేదు.

నిత్యావసరాలు పెరిగినందున ఉన్నవి 200 రూపాయలమేర ధర హెచ్చించాలని ఉత్పత్తిదారు ప్రతిపాదన. వనస్పతిపై కూడ్రోలు తొలగింపునకు, కేంద్ర నూనె పాయ మంత్రిత్వశాఖ నిరాకరించినదిగనుక ధర పెంచక తప్పదని అనుకుంటున్నారు. జూన్ 15వ తేదీతో కొత్త ధరను ప్రకటించవలసి ఉంటుంది.

1973లో మనదేశానికి అధికాధికంగా యాత్రికులరాక

న్యూఢిల్లీ, జూన్ 12

1972తోకంటె 1973లో మనదేశానికి విదేశాలనుంచి సుమారు 67,000మంది విదేశీ యాత్రికులు అదనంగా వచ్చారు. ఆస్ట్రేలియా, పశ్చిమఆసియా దేశాలనుంచి వచ్చిన వినోదయాత్రికులసంఖ్యగా పెరిగింది. గత సంవత్సరంలో మనదేశానికివచ్చిన, బంగాదేశనుంచివచ్చినవారు కాకుండగా విదేశాలనుంచి మొత్తం 4,09,69వేల మంది వినోదయాత్రికులు వచ్చారు. 1972లో వచ్చిన నాటికంటె వీరి సంఖ్య 19 శాతంమేరకు పెరిగింది. 1972లో బాబులు లక్షమంది వినోదయాత్రికులు వచ్చేలా చెయ్యాలన్నది లక్ష్యంకాగా మరో పదివేలమంది అదనంగా రావడంజరిగింది.

కోరుట్లలో కందుకూరి జయంతి ఉత్సవం

కోరుట్ల, జూన్ 12

కరీంనగర్ జిల్లా కోరుట్లలో భారతీ సాహిత్య సమితి ఆధ్వర్యాన ఇటీవల శ్రీ కందుకూరి వీరేశలింగము పంతులుగారి 125వ జయంతి జరిగింది. సభకు కరీంనగరము జిల్లాలోని శ్రీ సర్దేశాయి వెంకటరామయ్య అధ్యక్షత వహించారు. పట్టణ పౌరసంఘ సమితి అధ్యక్షులు శ్రీ వర్తిరేని వెంకటేశ్వరరావు, రిటైర్డ్ డివిజనల్ ఆఫీసరు శ్రీ సుదర్శనరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

సాహిత్యపరిషత్ అధ్యక్షులు శ్రీ అందే వెంకటరాజం స్వాగతం ఉపన్యసించారు. శ్రీ కందుకూరి చిత్రపటాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.

కందుకూరి స్థానిక సామాజిక సేవలు, సేవలపై ఉపన్యాసాలు శ్రీ వేంకటరామారావు, సి. పద్మాకర్, అందె వెంకటరాజం, కె. రవికుమార్, సత్యనారాయణరావు, హనుమంత రామగోపాల్ పనిచేశారు. ఆధ్యాత్మికోపన్యాసం శ్రీ మహమ్మద్ అలీ, గజపతి రామచంద్రరావు, చిన్నయ్య, తదితరులు కృష్ణశర్మ, సింగారి కొండయ్య, పరిపాలయ్య, గాదె శంకరయ్య పాల్గొని కవితలు గానం చేశారు. కవిత్రయ తమ అధ్యక్షోపన్యాసంలో "ఈ సరస్సులో పాల్గొన్న ఉపన్యాసకులందరూ శ్రీ కందుకూరి గురించి చెప్పిందే చెప్పక కొందరికు పరిశోధనచేసి కొత్త విషయాలెన్నో వెలికితీసి వివరించారు. నిజానికి కందుకూరి జీవితంలో ప్రతిభావంతుడైన శ్రీ కందుకూరి ఇచ్చిన ఉపదేశాలను దృష్టిలో పెట్టుకొని జీవితాన్ని కావించాలని మనమంతా కోరుకుంటున్నాను" అని అన్నారు.

తర్వాత శ్రీ వి. ఎస్. ప్రకాశ్‌బాబు లలిత సంగీతం ఆలపించారు.

సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ కాగి చిన్నయ్య వందనసమర్పణ చేసారు.

15వ తేదీన ఆరుగురు వేదపండితుల సన్మానం

హైదరాబాద్, జూన్ 12 (పి.టి.ఐ)

వేద పండితులను సత్కరించే పథకం కింద, 1973-74 సంవత్సరానికి ఆరుగురిని రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసినది. వారిపేర్లు: 1. శ్రీ పొన్నుపాటి లక్ష్మీ నరసింహశాస్త్రి (అనంత), 2. శ్రీ విష్ణుభట్ల రామచంద్ర ఘనాపాటి (రేపల్లె), 3. శ్రీ విష్ణుభట్లసత్యనారాయణ ఘనాపాటి (బిక్కవోలు), 4. శ్రీ తిరుమల రాధాకృష్ణ ఘనాపాటి (కొత్తపేట), 5. శ్రీ పంగల రామమూర్తి ఘనాపాటి (పత్తాపురం), 6. శ్రీ ఘనాపాటి టి. కుప్పుస్వామి అయ్యంగార్ (తిరుపతి).

వీరి సన్మాన సభ ఈ నెల 15వ తేదీ పగలు 11-30 గంటలకు రాజభవన్‌లో జరుగుతుంది.

ఈ పథకం కింద ఒక్కొక్క పండితునికి విద్యుత్తూ ఒక పదివేల నగదు అవార్డు, శాలువ, యోగ్యతాపత్రం బహూకరిస్తారు.

కోస్గారిలో భారతీయ పర్ణచిత్రాల ప్రదర్శన

న్యూఢిల్లీ, జూన్ 12

కోస్గారికాలపు లాసరోజ్‌లో కోస్గారిలో విశ్వవిద్యాలయ ఆవరణలో ఈనెల 6వ తేదీనుంచి భారతీయ పర్ణచిత్రాల ప్రదర్శన ఒకటి హరించిందట. దీనిను తర్వాత 8వ తారీఖునుంచి నేటివరకు ఏకాసం చేసిన భారతీయ సుప్రసిద్ధ పర్ణచిత్రాల ప్రతిరూపాలను ఇందులో ప్రదర్శనకు పెట్టారు. పారంభోత్సవ సందర్భంగా జరిగిన సమావేశానికి ప్రముఖ విద్యావేత్తలు బాలామంది హాజరు అయ్యారు. ప్రొఫెసర్ పిట్టాచెప్పి ఆధునిక యుగయుగాలుగా భారతీయ లలితకళలు ఎలా వికసించాయో వివరించింది. చిత్రలేఖన కళారంగంలో ఎలా పరిణామం చెందింది తమ ప్రసంగంలో వివరించారు. ప్రొఫెసర్ చెన అపుడు ప్రాచ్యకళాసారంగతులైన సుప్రసిద్ధ విద్వాంసులు. ఆయన బాలా సంపత్కరాలపాటు కళలో విద్యార్థులకు చేశారు.

ఈ ప్రదర్శన ఇటుతర్వాత కోస్గారిలో ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన ఆ దేశంలో ఇతర ప్రాంతాలలోకూడా ఏర్పాటు అవుతుంది.

టెలిఫోన్‌లపై నిఘాతో కిసింజర్‌కు సంబంధం

నిర్దిష్టమయిన సాక్ష్యాలు లభించినట్లు డెమోక్రాట్ సభ్యుని ప్రకటన

వాషింగ్టన్, జూన్ 12 (పిటిఐ)

వాటర్‌గేట్ వ్యవహారంలో 1969లో టెలిఫోన్లపై నిఘా ఏర్పాటు చేయడానికి విదేశాంగ కార్యదర్శి హెన్రీ కిసింజర్ నడుచుపడినట్టు నిర్దిష్టమైన సాక్ష్యాధారాలు కాంగ్రెస్ న్యాయ వ్యవహారాల కమిటికి అందాయని కమిటీసభ్యుడు ఒకరుచెప్పారు.

ఈ వ్యవహారంలో తన పాత్రనుగూర్చి వస్తున్న ఆరోపణలను అవకాశం రాజీనామా చేయగలనని కిసింజర్ నిన్నసాల్ట్ లేక్ (ఆస్ట్రియా)లో పత్రికా గోష్ఠిలో వెదరించారు.

కిసింజర్ ఈ వ్యవహారంలో తనకు సంబంధంలేదని ఎన్నిప్రకటనలు చేసినా అర్థంలేదని, అధ్యక్షుని అభిశంసన దర్యాప్తు కమిటికి లభించిన సాక్ష్యాధారాలను బట్టి ఇది ఆరోపణలస్థాయి దాటిపోయినదని స్పష్టంగా చెప్పవచ్చునని సెన్సి సైల్వేనియానుండి ఎన్నికైన డెమొక్రాటిక్ సభ్యుడు జాన్‌వాన్‌ఎల్‌బెర్గ్ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

డాక్టర్ కిసింజర్ వెదరింపులు కాంగ్రెస్‌వర్గాలలో ఆశ్చర్యం కలిగించినది. టెలిఫోన్‌లపై నిఘా వ్యవహారంలో తన పాత్రపై తిరిగి దర్యాప్తు జరిపించాలని కిసింజర్ లిఖితపూర్వకంగా చేసిన విజ్ఞప్తి సెనెట్ విదేశీ సంబంధాల కమిటి అంగీకరించినది.

ఎర్లిచ్‌మన్ కేసు విచారణ వాయిదా

వైట్‌హౌస్ మాజీ అధికారి జాన్ ఎర్లిచ్‌మన్‌కు ప్రెసిడెంట్ నిక్సన్ న్యాయం వకీళ్ళుర్చడంలేదని ఫెడరల్ జిల్లాకోర్టు న్యాయమూర్తి గస్టావ్ డి గిసెలె ఆరోపించారు. కేసు తనను రక్షించుకోవడానికి ఎర్లిచ్‌మన్‌కోరిన పత్రాలను, టేప్ రికార్డింగులను పూర్తిగా అప్పగించడానికి ప్రభుత్వం నిరాకరించడాన్ని ఆయన విమర్శించారు. నిక్సన్ యీమధ్యనే చేసిన ప్రతిపాదనలు న్యాయమూర్తి ఆమోదించలేదు.

అవసరమయిన పత్రాలు, టేపులు రికార్డింగులను కోర్టులో దాఖలు చేయవలసినదిగా నిక్సన్‌కు సమన్లు జారీచేసి తగు చర్యలు ప్రారంభించగలనని న్యాయమూర్తి చెప్పారు. ఎర్లిచ్‌మన్ కేసు విచారణ వాయిదా వేసారు.

బ్రిటన్ నుండి హామీకై పాకిస్తాన్ మంత్రి యత్నాల కొనసాగింపు

లండన్, జూన్ 12 (రాయిటర్)

భారతదేశం అణుశక్తి రాజ్యంగా తయారయినది కావున పాకిస్తాన్‌కు భద్రతా మండలిలోని ఐదు అణ్వాయుధ సంపత్తికల దేశాలు అణుఆయుధదాడినుండి రక్షణ ఇవ్వాలనే ప్రతిపాదనను పాకిస్తాన్ రక్షణ విదేశ వ్యవహారాలమంత్రి అజీజ్‌అహ్మద్ బ్రిటిష్ విదేశాంగ కామన్‌వెల్త్ వ్యవహారాల మంత్రి డేవిడ్ యెనల్స్‌తో చర్చించారు.

అజీజ్ అహ్మద్ నిన్న బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్‌విల్సన్‌తో కూడా ఈ అంశాన్ని చర్చించారు. అణ్వాయుధ సంపత్తికల రాజ్యాలు వ్యష్టిగాకాని సమష్టిగాకాని ఏ విధంగా రక్షణ ఇవ్వగలవనే విషయాన్ని యెనల్స్‌తో అజీజ్‌అహ్మద్ విపరంగా చర్చించారు.

ఇద్దరు మంత్రులు 45 నిముషాలసేపు సుహృద్భావపూర్వక వాతావరణంలో ఉపయోగకరమయిన చర్చలు జరిపారని, భారత ఉపఖండానికి సంబంధించిన సమస్యలు బ్రిటన్-పాకిస్తాన్ సంబంధాలు ఆ చర్చలలో ప్రాముఖ్యాన్ని వహించాయని విదేశాంగశాఖ కార్యాలయ ప్రతినిధి తెలియచేశారు.

భారతదేశంతో పాకిస్తాన్ చర్చలుజరిపి సంబంధాలను మెరుగుపరచుకొనడానికి భారత అణుసాధన పరీక్ష అడ్డంకారాదని యెనల్స్ అభిప్రాయపడినట్లు ఆ ప్రతినిధి తెలిపారు.

భారతదేశం అణుసాధనాన్ని ప్రేల్చి చూడటంపై బ్రిటిష్ ప్రభుత్వం ఆందోళన వ్యక్తంచేసినట్లు లార్డ్ సభలో ఎడిత్, కామన్స్‌పట్టు వ్యవహారాల ఉపమంత్రి లార్డ్ గాలెన్ రాబర్ట్స్ తెలిపారు. అణ్వాయుధ వ్యాప్తి నిరోధక ఒప్పందం రాజ్యంగా బ్రిటిష్ ప్రభుత్వం ఈ పరిణామాన్ని తీవ్రమైన విషయంగా భావిస్తున్నదని ఆయన అన్నారు.

భవిష్యత్తులో ఇటి పరీక్షలు జరుగకుండా ఉండటానికి బ్రిటన్ ఇతర దేశాలతోను భారతదేశంతోనుకలసి అణ్వాయుధ వ్యాప్తి నిరోధానికై గట్టి కృషి చేయగలదని ఆయన వివరించారు.

అజీజ్ అహ్మద్ అమెరికా, కెనడా, ఫ్రాన్స్ ప్రభుత్వాలతో భారతదేశం అణుశక్తి రాజ్యంగా తయారవడం వల్ల ఏర్పడే పరిణామాల గురించి చర్చించారు. బ్రిటిష్ మాజీ ప్రధాని ఎడ్వర్డ్‌హీత్ లేబర్ పార్టీ, కన్సర్వేటివ్ లేబర్ పార్టీల నాయకులతో ఆయన సంప్రతించారు.

27వ తేదీన ఢిల్లీలో బహుమతి ప్రదానం

న్యూఢిల్లీ, జూన్ 12

అఖిలభారత స్థాయిలో జరిగిన 9వ, 10వ పోటీ పరీక్షలనుబట్టి ఎన్నికచేసిన ఉపకారవేతనాలు పొందిన శిక్షణార్థులు, శిక్షకులకు, అందరికంటె ఎక్కువ మార్కులు సంపాదించిన శిక్షణార్థులు పనిచేసే పారిశ్రామిక సంస్థలకు, ఆయా రాష్ట్రాలకు బహుమతులు ఈనెల 27వతేదీన ఇస్తారు. భారత ప్రభుత్వ కార్మికశాఖమంత్రి శ్రీ కె.వి. రఘునాథరెడ్డి ఈ సందర్భంగా ఇళ్లలో జరిగే బహుమతి ప్రదానోత్సవంలో వాటిని ఆయా అభ్యర్థులకు అందచేస్తారు.

దొంగనోట్లు ఇవ్వచూపి 80 వేల అపహరణ

వేములవాడ, జూన్ 12

కరీంనగర్‌జిల్లా వేములవాడ గ్రామంలో ఇటీవల ఇరువురు పురుషులు, ఒక స్త్రీ వెంకు రోజులు మకాంచేసి అసలు నోట్లకు నాలుగు రెట్లు నకిలీనోట్లను ఇవ్వజూపి గ్రామంలో ప్రముఖ వ్యాపార పేత్త నొకరిని 80 వేల రూపాయల మేరకు మోసగించిన సంఘటన కొంచెం ఆలస్యంగా బయట పడింది.

దాదాపు 3 రోజులు ఆ ముఠా వేములవాడలో హోటళ్ళలో, బారులలో, లాడ్జీలలో విచ్చలవిడిగా తిరిగినా ఎవరికి అనుమానం కలుగలేదు. స్థానికులతో కొందరికి వ్యాపార పేత్తలుగా, కొన్ని కంపెనీలకు డీలర్లుగా, మరి కొందరికి పారిశ్రామిక పేత్తలుగా చలామణీఅయి మురానాగారితిరిగారు. వారిలో బాటు కొంగ నెంబర్ కల కారు కూడా ఉంది.

తమ పైపూర్తి నమ్మకం కుదిరిన తర్వాత స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త ఒకరికి 80 వేలు రూపాయల అసలునోట్లకు 4 అక్షర నకిలీ నోట్లను ఇవ్వగలమని, అవి అసలునోట్లకు పనిచేస్తాయని గుర్తుపట్టడం అసాధ్యమని నమ్మించారని తెలిసింది. కొన్ని దొంగనోట్లు చూపించగానే ఆ వ్యక్తి నమ్మి వారి పరటలకు అంగీకరించాడట. వారు తమకు 80 వేలు అన్నీ వంద రూపాయలలో కావాలని పెట్టిన షరతుకు ఆ వ్యక్తి వేములవాడలో అన్ని వంద రూపాయల నోట్లు లభించనందున సిరిసిల్ల మొదలైన చోట్లకు వెళ్ళి కరెన్సీని వందరూపాయల నోట్లలోనికి మార్చి వారు కోరినరీతిగానే ఇచ్చాడట. వారికి డబ్బు ముట్టజెప్పగానే నకిలీ నోట్లుగల బ్రీఫ్‌కేసును ఆ వ్యక్తికి అందించినట్లే అందించి అతని కనుగప్పి ఆ స్థానంలో అన్నీ తెల్లకాగితాలుగల బ్రీఫ్‌కేసును ఉంచారట. రంతా ఒకే విధంగా ఒకే విధమైన తాళాలుండటం మూలాన ఆ వ్యక్తి అనుమానించలేక పోయాడట. ఆ వ్యక్తి వారు వెళ్ళగానే బ్రీఫ్‌కేసు తెరవగా నికి ప్రయత్నం జేశాడట. అతిప్రయాసపై ఆ బ్రీఫ్‌కేసు తెరువగా అందులో అన్నీ తెల్లకాగితాలకట్టలు కనిపించాయని, వెంటనే వారిని పట్టుకోవడానికొందరువెళ్ళగా అప్పటికేవారుపారిపోయారనితెలిసింది. వారికారు నెంబర్ కూడా దొంగనెంబరని తెలిసింది. పోలీసుల ప్రయత్నం కూడా ఫలితం లేక పోయింది. అయితే డబ్బు పోగొట్టుకొన్న వ్యక్తి పోలీసులకు పిర్యాదు చేయలేదు.

ఈ దొంగనోట్ల ఉదంతం తెలియగానే గ్రామంలో తీవ్ర ఆందోళన బయలేరింది. దాదాపు రెండు సంవత్సరాల క్రితం ఇదే సంఘటన జరిగినా దొంగ నోట్ల ముఠావారి ప్రయత్నాలు అప్పుడు ఫలించలేదు. గ్రామంలో అందరూ ఒక్క రూపాయి మొదలుకొని వంద రూపాయల నోట్లదాకా అనుమానంతో జాగ్రత్తగా పరిశీలించిగాని వ్యవహారాలను తీసుకోవడం లేదు.

కోయిలసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతులసభ

దేవరకద్ర, జూన్ 12

కోయిలసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతుల సర్వసభ్య సమావేశం ఈనెల 14వ తేదీన దేవరకద్రలో జరుగుతుంది.

పెద్ద మొత్తంలో నాటుసారా స్వాధీనం

హైదరాబాద్, జూన్ 12

నాగర్‌కర్నూలు, అలిబాపూర్‌లలోని దొంగసారా తయారీ కేంద్రాలపై ఎక్సైజు అధికారులు మెరుపుదాడులు చేశారు. ఈ దాడిలో ఏడు సారా బట్టీలను, 1500 లీటర్ల నాటుసారాను 27800 లీటర్ల సారా ఊటను పట్టుకున్నారు.

హైదరాబాద్ డివిజన్ డిప్యూటీ ఎక్సైజు కమిషనర్ ఆర్. ఆర్. అరాజ్ ఎక్సైజు సూపరింటెండెంట్ వి. యాదగిరిరావు ఈ దాడులను నిర్వహించారు.

బాపూజీ సంఘం కొత్త కార్యవర్గం

సికింద్రాబాద్, జూన్ 12

బాపూజీ సంఘం ఎన్నికలు ఇటీవల జరిగాయి.

మాజీ శాసనసభ్యులు శ్రీ కె. యస్. నారాయణ, శ్రీ డి. మల్లయ్య, శ్రీ ఎమ్. ఆర్. నారాయణస్వామి ఈసంఘానికి పోషకులు.

శ్రీ వి. ఎల్. రావు అధ్యక్షులుగా, శ్రీ సి. సత్యనారాయణ, శ్రీ ఇ. మహేశ్వర రావు కార్యదర్శులుగా, శ్రీ సి. గోపాల్ ఉపాధ్యక్షులుగా, శ్రీ వి. రామేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు.

అలీనఉద్యమస్థాపకులుగా భారత యుగోస్లావియాల బాధ్యత

బెల్‌గ్రేడ్ విందులో థిల్లాన్ ప్రసంగం

బెల్‌గ్రేడ్, జూన్ 12 [పి.టి.ఐ]

అభివృద్ధి చెందిన పెద్ద రాజ్యాల పెత్తనంలో ఉన్న ఈ ప్రపంచంలోని చిన్న దేశాల ప్రయోజనాలను కాపాడడానికి అలీన ఉద్యమ స్థాయకులుగా భారత, యుగోస్లావియా దేశాలు నిరంతర కృషి సాగిస్తూ ఉండాలని లోక్‌సభ స్పీకర్ శ్రీ జి. యస్. థిల్లాన్ నిన్న పేర్కొన్నారు.

యుగోస్లావ్ అసెంబ్లీ అధ్యక్షుడు ఇచ్చిన విందులో మాట్లాడుతూ శ్రీ థిల్లాన్ పై విధంగా సూచించారు. శ్రీ థిల్లాన్ ప్రస్తుతం ఈ దేశంలో పర్యటిస్తున్న భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గానికి నాయకులు.

ప్రపంచంలో ఉద్రిక్తతనుసడలించడంతోను, వివిధ దేశాలమధ్య స్నేహభావాన్ని పెంపొందించడంతోను తటస్థదేశాల పాత్ర గురించి ఆ విందు సందర్భంగా ఉభయ దేశాల ప్రతినిధులు చర్చించారు.

ఆ తర్వాతకూడా శ్రీ థిల్లాన్, యుగోస్లావ్ అసెంబ్లీ అధ్యక్షుడు శ్రీ జ్గి గోరోవ్ అనేక విషయాలను గురించి చర్చించారు.

AJIT GLASS BREAKS MONOTONY

Bottles, jars, containers, in attractive shapes, to give your packaging distinctive appeal, to establish and build your brand image. Ajit Glass makes them for you, combining utility with elegance.

AJIT

AJIT GLASS WORKS PVT. LTD.
Factory:
Swami Vivekananda Road, Jogeshwari, Bombay-102.
Phone: 572293 (2 Lines)
Office:
89 Mohamedali Road, Bombay-3. Phone: 324702



GOVERNMENT OF MADHYA PRADESH DIRECTORATE OF

MADHYA PRADESH STATE LOTTERIES

RESULT

Following are the results of FIFTY EIGHTH Draw of M.P. State Lotteries held at Sarna, M.P. on 9th June, 1974.

FIRST PRIZE (One)
Rs. 1,00,000 CASH OR
one constructed 3-room house in Arera Colony, Bhopal, AND one Ambassador Car.
R-0170944

CONSOLATION PRIZE (5)
Rs. 500 each
Q-0170944
R-0170943
R-0170945
S-0170944
T-0170944

SECOND PRIZE (One)
Rs. 25,000 CASH OR
one Ambassador CAR.
R-0104541

CONSOLATION PRIZE (5)
Rs. 250 Each
Q-0104541
R-0104540
R-0104542
S-0104541
T-0104541

THIRD PRIZE (One)
Rs. 5,000 CASH OR
one Rajdoot Scooter.
S-0254417

FOURTH PRIZE (Four)
Rs. 1,000 each
Q-0194573
R-0223731
S-0125595
T-0208617

FIFTH PRIZE (80)
Rs. 100 each
(All tickets in series Q, R, S, T, which have the following combination as their last FOUR digits)
Q-4544
R-8744
S-6580
T-0506

SIXTH PRIZE (2,400)
Rs 50 each
(All tickets in series Q, R, S, T, which have the following combinations as their last THREE digits)

Q-315	Q-443	Q-807
R-172	R-469	R-883
S-015	S-561	S-847
T-022	T-641	T-712

SPECIAL PRIZES FOR DISTRICT SATNA, M.P.
Rs. 1,000 each
Q-0274968
R-0161420
S-0207777
T-0257223

Result of the First Mid Draw of 58th Draw held on 17th May 1974

FIRST PRIZE (Four)
Rs. 5,000 each
Q-0137814 R-0183223
S-0112756 T-0122195

SECOND PRIZE (Four)
Rs. 1,000 each
Q-0125554 R-0102656
S-0132520 T-0172400

THIRD PRIZE (Eight)
Rs. 500 each
Q-0184311 R-0197677
Q-0176982 R-0112388
S-0113281 T-0166537
S-0166933 T-0138156

Result of the Second Mid Draw of 58th Draw held on 29th May 1974

FIRST PRIZE (Four)
Rs. 5,000 each
Q-0184145 R-0244426
S-0112656 T-0236649

SECOND PRIZE (Four)
Rs. 1,000 each
Q-0193440 R-0244997
S-0133247 T-0133156

THIRD PRIZE (Eight)
Rs. 500 each
Q-0150412 R-0203806
Q-0112054 R-0110347
S-0237500 T-0112312
S-0149562 T-0219884

Results published in the Madhya Pradesh Gazette shall be deemed to be the official announcement of the Result of the Draw

(K. N. Chowdhri)
Deputy Director, M.P. State Lotteries,
Bhopal.

List of Agents who have purchased the highest number of tickets of M.P. State Lotteries in the 58th Draw

1. M/s. M.P. Raffle Enterprises, Jawahar Ganj, Jabalpur. One Ambassador Car OR 30,000 tickets
2. Sri I. C. Khurana 3. Khursheed Market Delhi 200 tickets
3. M/s. Laxmi Lottery Centre, Ghora Nakkas Road, Bhopal. 200 tickets

ATTRACTIVE PRIZES DEPICTED IN THE NEXT DRAW

MAIN FEATURES OF THE 59TH DRAW

FIRST PRIZE — Rs. 1,00,000 CASH or one constructed house at Bhopal and one Ambassador car.
SECOND PRIZE — Rs. 25,000 CASH or one Ambassador car.
THIRD PRIZE — Rs. 5,000 CASH or one Rajdoot Scooter.
AND MANY THOUSANDS OTHER ATTRACTIVE PRIZES

Special attraction — Rs. 4,000 Cash prizes on the spot prizes drawn from tickets sold at the place of the DRAW (59th) AT JHABUA, M.P., ON 14-7-1974
DRAWS on 22-6-1974 and 3-7-1974.



ఇసి తుఫాన్

సీలింగ్ ఫ్యాన్

6 సాంకేతిక కాంశములు గొప్ప మన్నికనూ, ఎక్కువ గాలినీ కలుగ జేయును

Printed by K. R. Pattabhiram B.A., for the Proprietors of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road Secunderabad Managing Editor and Publisher K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.